



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 94 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 27 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# భారత్ సూపర్ పవర్ కావడం ఖాయం



- ○ వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత పరిచయం చేసిన దేశం మనది
- ○ సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం
- ○ సున్నాను ఆవిష్కరించాం... భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు చేయాలి
- ○ దేశ సంస్కృతిని పరిరక్షిస్తూ... దేశాభివృద్ధికి ఆర్ఎస్ఎస్ చీఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం
- ○ తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశం త్వరలోనే సూపర్ పవర్ కావడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సుకు సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో కలిసి సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వివిధ యుద్ధ పరికరాల నమూనాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. మన దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ మంచి వేదిక. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా పరిఢవిల్లింది. ఎన్నో వేల ఏళ్ల క్రితమే అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో హరప్పా నాగరికత ద్వారా చాటి చెప్పాం. 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం... ఇప్పుడు 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. యోగా పాటిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రధాని మోదీ మిగతా .. 2లో..

## రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే..

**రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం**

**అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు**

**తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోం మంత్రి వి.అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకుముందు సీఎం పోలీసు దళం నుంచి మిగతా .. 2లో..

## బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్పులకు రూ.90.50 కోట్లు మంజూరు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా పీఎం యశ్వసి పథకం కింద రెండో విడతగా కళాశాల, పాఠశాల ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల నిమిత్తం రూ. 90.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ రెండో విడతగా రూ. 69.40 కోట్లను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు కోసం కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిధులు కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో చదువుతున్న బీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థులకు ఉపకరిస్తాయన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గానూ రెండో విడతగా రూ. 21.10 కోట్లను విడుదల చేసిందన్నారు. పాఠశాల స్థాయిలో చదువుతున్న అర్హులైన బీసీ, ఈబీసీ, డీఎన్‌టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించనున్నామన్నారు. రెండు ఉత్తర్వుల మిగతా .. 2లో..

## ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

**నూజివీడు నియోజకవర్గంలో విద్యారంగానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది : రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**ఏలూరు/ఆగిరిపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం తన తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి "నారా లోకేష్ విద్యాఅమృతం" పేరిట రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టి, సంబంధిత ఉన్నత పాఠశాలలకు విద్యామృతం సరుకుల వాహనాలను జెండా ఊపి ఆయా మండలాలకు పంపించారు. విభిన్న ప్రతిభావంతులు క్రీడల్లో గెలుపొందిన నాలుగు మందికి ప్రశంశా పత్రాలు, మెడల్స్‌ను అందించి వారిని అభినందించారు. దాతలు సమకూర్చిన క్రీడా పరికరాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ, దేశంలో మన ఆంధ్రప్రదేశ్ కు గుర్తింపును తీసుకొచ్చేలా మిగతా .. 2లో..

## సారస్ - మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనం

**కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** సారస్ - మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంగా నిర్వహించడం జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శన శాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్‌లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనానికి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలు, హస్త కళలు, చేనేతలు, ఆహార పదార్థాల రుచులను తెలుసుకోవాలని కోరారు. సారస్ కు మంచి బ్రాండింగ్ జరగాలని, పర్యావరణ హిత కార్యక్రమంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఉపయోగించని వేడుకగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ మిగతా .. 2లో..

### వికసిత్ భారత్ లక్ష్యం..

## జెన్-జీతోనే సాధ్యం

**ప్రధాని నరేంద్ర మోదీ**



**విశ్వం వాయిస్ న్యూస్ :** జెన్ జీ యువత ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వారి సామర్థ్యాలు, క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎవరు చిన్న, ఎవరు పెద్ద అనే విషయాన్ని వయసు నిర్ణయించదని.. మనం చేసే పనులు, సాధించే విజయాలే నిర్ణయిస్తాయని అన్నారు. చిన్న వయసులో కూడా ఇతరులు మన నుంచి ప్రేరణ పొందేలా అనేక పనులు చేయవచ్చని 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమానికి హాజరైన బాలలకు ప్రధాని సూచించారు. తాత్కాలికంగా వచ్చే ఆకర్షణలు, పాపులారిటీకి లొంగిపోకుండా..దేశాభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తుల జీవితం నుంచి మిగతా .. 2లో..

### స్నేహితుడిని కాపాడబోయి ప్రాణాలు విడిచి

## ఆ 8ఏళ్ల చిన్నారికి బాలల పురస్కారం



**విశ్వం వాయిస్ న్యూస్ :** వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు. ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది. కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. "నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# భారత్ సూపర్ పవర్ కావడం ఖాయం



నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించాం. 2600 ఏళ్ల క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించింది. పూర్వ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్మించుకున్న దేశం మన భారత దేశం. 1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్శిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనది... జీరోను భారతీయులే కనుగొన్నారు. మెదడుకు పదును పెట్టే చదరంగ క్రీడను కనిపెట్టిన ఘనత కూడా మన భారతీయులదే. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారత దేశం సొంతం. అస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడు వంటి గొప్ప వారున్నారు. వీళ్లందరూ మనకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర సృష్టించారు."అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

### 2 వేల ఏళ్ల క్రితమే అగ్రదేశంగా భారత్

"మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు... మరింత విస్తృత పరిచేందుకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అదుతేంగా కృషి చేస్తోంది. దక్షిణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన్ సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉంది. పవిత్ర ప్రాంతమైన తిరుపతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు... వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయి. అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్పెయిన్, జర్మనీ, రష్యా, జపాన్ వంటి దేశాల్లో 2 వేల ఏళ్ల క్రితం భారత దేశానికంటే ఎంతో వెనుకబడి ఉన్నాయి. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచంలోనే భారత దేశం 40 శాతం జీడీపీని కలిగి ఉండేది. నాలెడ్జ్ ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్ గానే ఉండేది... కానీ విదేశీ పాలన, స్వాతంత్ర్యం వచ్చాక మనం చేసుకున్న కొన్ని పాలసీల వల్ల దేశం ఇబ్బంది పడింది. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి... ఐటీ రెవల్యూషన్ అందిపుచుకున్నాం. వివిధ దేశాల్లోని ప్రముఖ సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2047 నాటికి భారత దేశం ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలుస్తుంది. ప్రతి జంట ముగ్గురు పిల్లలు కనాలని మోహన్ భగవత్ చెబుతున్నారు... నేనూ అదే చెబుతున్నా. ఇప్పుడు మన జనాభానే ఆస్తిగా మారారు. కొన్ని దేశాలు వయోభారం సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. మనకు ఆ ఇబ్బంది లేదు. తిరుగులేని యువశక్తితో కూడిన దేశం మనది. ఈ సంపదే మన దేశాన్ని అగ్ర భాగంలో నిలుపుతుంది. భారతదేశం నెంబర్-1 స్థానంలోకి వెళ్లనున్న సందర్భంలోనే పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గే వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. గంగా-కావేరీ నదుల అనుసంధానం అనేది జరగాలి... అప్పుడు నీటి భద్రత కలుగుతుంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత దేశం ఛాంపియన్. దేశాభివృద్ధికి వాజ్ పేయి పునాదులు వేశారు... ఇప్పుడు ప్రధాని నరేంద్ర అదుతేంగా అభివృద్ధి చేస్తున్నారు. వినూత్న ఆలోచనలు చేయాలి... కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. భారత దేశం భవిష్యత్తులో సూపర్ పవర్ గా మారబోతోంది. ఇదే సమయంలో దేశాన్ని ప్రపంచ దేశాల ముందు ప్రత్యేకంగా నిలబెట్టేంది మన విలువలు, సంప్రదాయాలే. ఆ దిశగా మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. విలువలు, నైతికత వంటి అంశాలను పెంపొందించేందుకు మోహన్ భగవత్ గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. భారతదేశంలో అదుతేమైన కుటుంబ వ్యవస్థ ఉంది. అందరికీ భద్రత కల్పించేలా మన కుటుంబ వ్యవస్థ ఉంటుంది. మన పురాణాల గురించి పిల్లలకు సోదాహరణంగా వివరించాలి. మన పురాణ పురుషుల గొప్పదనాన్ని యువతకు తెలియచెప్పాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఏపీ అభివృద్ధి చెందేలా ప్రణాళికలు

"ఏపీలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నాం. క్వాంటం, ఏఐ వంటి వాటితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే ఏపీ నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నాం. టెలికాం సంస్కరణలతో కనెక్టివిటీ పెరిగింది. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎయిరో స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్క్ వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు విశాఖలో పెట్టబోతోంది. అలాగే ఇంకా చాలా కంపెనీలు ఏపీకి రాబోతున్నాయి. ప్రాంతాల వారీగా ఏయే రంగాల్లో అభివృద్ధి చేయవచ్చో ప్రణాళికలు వేసుకుని రూపొందించాం."అని సీఎం వెల్లడించారు. ఈ సందరరేగా ఇండియాస్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రొఫెసర్ భారత్, డాక్టర్ సతీష్ రెడ్డి, సంస్కృత విద్యాపీఠం కులపతి జిఎస్ఆర్కే శాస్త్రి పాల్గొన్నారు.

# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే..



గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని.. వారెన్ని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకున్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త





వహించాలని సూచించారు.

### రౌడీయిజంపై ఉక్కుపాదం

రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని... సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని.. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త సహా ఇతర సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

### వికసిత్ భారత్ లక్ష్యం..

# జెన్-జీతోనే సాధ్యం

మంచి విషయాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. ఏ విషయంలో అయినా అనుమానాలు, సందేహాలు వచ్చినప్పుడు పెద్దవారిని సంప్రదించాలని సూచించారు. యువతే దేశానికి చోదక శక్తి అని.. దేశాభివృద్ధిలో రానున్న 25 సంవత్సరాలు చాలా కీలకమని పునరుద్ఘాటించారు. వారి కలలు, ఆకాంక్షలే భారతదేశ దశ, దిశలను నిర్ణయిస్తాయని అన్నారు. వాళ్ల అభిరుచులే దేశాభివృద్ధికి మార్గం చూపిస్తాయని చెప్పారు. యువత తాము సాధించే విజయాన్ని తమ విజయంగా కాకుండా దేశం సాధించిన విజయంగా భావించాలన్నారు. అదే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా తమ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

# ఆ 8 ఏళ్ల చిన్నారికి బాలల పురస్కారం

కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం" అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.

'సిందూర్' వేళ సాయం చేసి..

'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

# సారస్ - మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనం

వహించాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణ పట్ల కార్యాచరణ ఉండాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో వస్తారనే అంచనా ఉన్నందున అగ్ని ప్రమాదాలు జరగకుండాను, ట్రాఫిక్ రద్దీ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొబైల్ నెట్వర్క్ సమస్య, వైఫై సమస్య ఉండరాదని అన్నారు.

### బ్రాండ్ అంబాసిడర్లను ఆహ్వానించాలి

సారస్ - మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంగా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందుటకు క్రీడలతో పాటు వివిధ రంగాల్లో పేరు మోసిన వ్యక్తులు బ్రాండ్ అంబాసిడర్లుగా సందర్శించే విధంగా ఆహ్వానించాలని మంత్రి సూచించారు.

### ఉత్తమ, వినూత్న కళా ప్రదర్శనలు

సారస్‌లో భారత దేశ విభిన్న కళలు ఉట్టిపడే విధంగా కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు కొత్త ఆలోచనలకు అవకాశం కల్పించే ప్రదర్శనలు ఇచ్చే పరిస్థితీ ఉందని చెప్పారు.

### ఆహార శాలలు నవ రుచుల సమ్మేళనం కావాలి

ఏర్పాటు చేసే ఆహార శాలలలో (ఫుడ్ కోర్టు) ఆహార నాణ్యతలో రాజీ పడరాదని సూచించారు. నవ రుచుల సమ్మేళనం కావాలని, గ్రామీణ వంటకాలు, చిరుధాన్యాల రుచులు అందించాలని అన్నారు. వీడియో కానారేన్స్ ద్వారా న్యూ ఢిల్లీ నుండి పాల్గొన్న గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ సారస్‌లో మినీ భారత దేశం కనిపిస్తుందన్నారు. ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా ఉండే విధంగా చూడాలని కోరారు. స్వయం సహాయక సంఘాల ఉత్తమ ఉత్పత్తులను ప్రోత్సహించడం సారస్ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హాసన్ భాషా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి అమరేంద్ర ప్రతాప్ సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, సెర్ప్ అదనపు సి.ఇ.ఓ ఆర్.శ్రీరాములు నాయుడు, సెర్ప్ డైరెక్టర్ పద్మావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థుల స్కాలర్ షిప్పులకు రూ.90.50 కోట్లు మంజూరు

ద్వారా రూ. 90.50 కోట్లను వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బీసీ విద్యార్థులు విద్యకు దూరం కాకూడదన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ లు మంజూరు చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం నిధులు అన్ని వర్గాలతో పాటు బీసీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులా అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. బీసీ గురుకులాల్లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేస్తున్నామన్నారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పీ4 కార్యక్రమాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ ను ఆసక్తిగా గమనిస్తున్నారని అన్నారు. మా తండ్రి నిరుపేద కుటుంబం లో పుట్టారని, ఆర్టీసీలో ప్రయాణం చేస్తే డబ్బులు అవుతాయని క్వారీ లారీలను ఆపి ప్రయాణించేవారని, మా తల్లి,నన్ను అలాగే ప్రయాణం చేసేలా చేసేవారని అన్నారు. ఆయన చేసిన సేవలు, పడ్డ కష్టానికి రుణం తీర్చుకోవాలని ఆయన పేరిట చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కేవలం రెండు నెలలు ముందు నియోజక వర్గానికి వచ్చినను, ప్రజలు మంచి మెజారిటీతో గెలుపు నిచ్చారని ప్రజలకు ఎన్నిసేవలు చేసినా తక్కువ అవుతాయని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు కోసం నా తండ్రి సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య ఛారిటల్ ట్రస్టు చేస్తున్న కార్యక్రమాలకు "నారా లోకేష్ విద్యామృతం" పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, చదువులో ఏకాగ్రత పెంపొందించడం, మంచి ఫలితాలు రావాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలు మరియు నూజివీడు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు అల్పాహారం ఈ రోజునుండి అందించ నున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమాన్ని నా తండ్రి కొలుసు పెద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్ట్" ద్వారా అమలు చేయడం జరుగు తోందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఈ రోజు కార్యక్రమాన్ని ప్రారంభించుట నాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో 32 ఉన్నత పాఠశాలలు, మొత్తం విద్యార్థులు సంఖ్య 1,836 మంది ఉన్నారని అన్నారు. పబ్లిక్ పరీక్షలు అయ్యేవరకు 100 రోజులు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మధ్యాహ్నం పౌష్టిక అల్పాహారం అందించ బడుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి వారానికి సుమారు రూ 1.5 లక్షలు చొప్పున 100 రోజులకు రూ 20 లక్షలు అవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోషకాహార లోపం లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ "లోకేష్ గారి విద్యామృతం"పేరిట నూజివీడు నియోజకవర్గంలో విద్యారంగానికి ఒక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి డాక్టర్ పి.యస్.సుధాకర్, తహశీల్దారు ప్రసాదు, యంపిడివో బి.భార్గవి, డివిజన్ వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఉన్నత పాఠశాల హెచ్‌యం పి.పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యా కమిటి చైర్మన్ ఆవుల నరేష్, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తల్లితండ్రులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం



**పెదనందిపాడు (గుంటూరు జిల్లా), విశ్వం వాయిస్ న్యూస్ :** గుంటూరు జిల్లా పెదనందిపాడుకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు ఘన స్వాగతం పలికారు. పెదనందిపాడులో సుప్రీమ్ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి లావు నాగేశ్వర రావు గృహానికి సతీసమేతంగా గవర్నర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, డి.ఎస్.పి భానోదయ తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా సేవలు స్ఫూర్తిదాయకం

### రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిరు పేదల హృదయాల్లో ఎప్పటికి చిరస్థాయిగా నిలిచిన నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహనరంగా అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రంగా వర్ధంతి సందర్భంగా కాజులూరు మండలం జగన్నాథగిరిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం రంగా చేసిన నిస్వార్ధ పోరాటం అందరికి స్పూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం నేటి యువత కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు దడాల నాగార్జున, కోట తాతబ్బాయి, వల్లు అర్జునరావు, వసుం వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జి, రెడ్డి శేషారావు, యాళ్ల సత్తిబాబు, యాళ్ళ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత పోరాటం తప్ప, బానిస సంకెళ్ళు తెలియని వ్యక్తి "రంగా"

### సోమేశ్వరంలో ఘనంగా వంగవీటి రంగా 37వ వర్ధంతి కార్యక్రమం

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బడుగు బలహీన ప్రజలకు సామాజిక న్యాయం అందించడానికి ప్రాణాలు ధారపోసిన వ్యక్తి వంగవీటి రంగా అని రంగా మిత్ర మండలి అధ్యక్షులు నున్న వెంకటరమణ పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామంలో శుక్రవారం రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో కాపు నేత వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజిక వర్గ పెద్దలు, రంగా మిత్ర మండలి అధ్యక్షులు నున్న వెంకటరమణ మాట్లాడుతూ ప్రజల కష్టం విలువ తెలిసిన వాడు, కష్ట జీవులకు అండగా నిలిచిన నాయకుడు రంగా అని కొనియాడారు. ఆయనను అదుపు చేయాలని అక్రమ కేసు బనాయించి జైల్ కు పంపింతే, జైల్ నుంచి నామినేషన్ వేసి ఇండిపెండెంట్ కార్పొరేటర్ గా ఎన్నికైన ప్రజా నాయకుడు రంగా అన్నారు. నాలుగు పదుల వయసులోనూ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించి, ప్రభుత్వాన్ని గడ గడ లాడించిన వ్యక్తి అని, బాధ్యతాయుత పోరాటం తప్ప, బానిస సంకెళ్ళు తెలియని నాయకత్వం వంగావీటి రంగా అందించారని పలు విషయాలను గుర్తు చేసుకుని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరం గ్రామ జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శాకా నాగేంద్ర, రాయవరం మండల కాపునాడు యూత్ సభ్యులు పుల్లుం పెదకాపు, పుల్లుం అర్జున్ రావు, నున్న ఈశ్వరుడు, దడ్డు ప్రసాద్, శాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బాల్య వివాహాలు చేస్తేనే కాదు..

## చూసి ఏకీభవించినా శిక్షార్హులే..!

### పారా లీగల్ వాలంటీర్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచితంగా న్యాయ సహాయం

### అనపర్తి ప్రముఖ న్యాయవాది శ్రీధర్ రెడ్డి




**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆస్తి సమస్యలు, వివాహ గొడవలు, ఇతరత్రా తగాదాల విషయంలో స్తోమత లేని వారికి న్యాయస్థానం ఉచితంగా లాయర్‌ను ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూస్తుందని ప్రముఖ న్యాయవాది శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో బాల్య వివాహ నిర్మూలన, న్యాయ అవగాహన సదస్సును వెలుగు కార్యాలయ ఏ.పి.యం కె.నాగేశ్వరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. రాయవరం మండల పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాన్ బిబి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనపర్తి అడ్వకేట్ శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం చేసిన వారికి, అక్కడ ఉండి వారితో ఏకీభవించిన వారికి సైతం కూడా శిక్ష పడుతుందని వివరించారు. వైవాహిక జీవితం పై అవగాహన లేని వయసులో వివాహాలు చేయడం వలన వారి మధ్య సఖ్యత సాగక, విడాకులకు చాలా కేసులు న్యాయస్థానం కు వస్తున్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి బాల్యవివాహాలు జరగకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అంతేకాక న్యాయపరమైన సమస్యలు ఏమైనా మండల పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాన్ బిబికు తెలియజేస్తే, వారు న్యాయస్థానం ద్వారా న్యాయం చేసేందుకు సహకరిస్తారన్నారు. ఇంటి ఆస్తి సమస్యలు, వివాహ గొడవలు, ఇతరత్రా తగాదాలలో న్యాయపరమైన ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, స్తోమత లేని వారికి న్యాయస్థానం ఉచితంగాగా లాయర్‌ను ఏర్పాటు చేసి మీకు న్యాయం జరిగేలా చూస్తుందని వివరించగా, కార్యక్రమంలోని పలువురు వివోఏలు తమ సమస్యలను తెలపగా సమస్యల పరిష్కార మార్గాలను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ సురేఖ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివోఏ లు, వెలుగు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23న ఏపీ ఎన్జీవో సంఘ ఎన్నికలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఎంజిజీవో సంఘ ఎన్నికలు జనవరి 23న రాజమహేంద్రవరం ఏపీ ఎన్జీవో హోమ్‌లో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్జీజీవో సంఘ కార్యదర్శి ఎస్‌బివి రాంప్రసాద్ తెలిపారు. ఈనెల 30వ తేదీన నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందని, జనవరి 23న ఎన్నిక నిర్వహిస్తామన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా పల్నాడు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, పరిశీలకులుగా రాష్ట్ర ఎన్జీవో సంఘ ఉపాధ్యక్షులు నాగూర్ షరీఫ్ వ్యవహరిస్తారన్నారు.

### అమలాపురం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపికైన

## సత్తి శ్రీనివాస్ రెడ్డి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, వెదురుపాక గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సత్తి శ్రీనివాసరెడ్డిని అమలాపురం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించినట్లు అధిష్టానం నుంచి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో భాధ్యతలు అప్పగించిన తెలుగు దేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, తమకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట నియోజకవర్గ శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## లా కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్, సైబర్ నేరాలపై అవగాహన




**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పీఎస్ఆర్ లా కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ట్రాఫిక్-1 పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే 108 లేదా 112కు సమాచారం ఇవ్వాలని, గాయపడిన వారిని గోల్డెన్ అవర్లోపు ఆసుపత్రికి చేర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులను రక్షించిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.25,000 విలువైన గుడ్ సమ్మరీ రివార్డు అందజేస్తారని వివరించారు. కాబోయే లాయర్లుగా సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ నడిపే వారు సీటు బెల్ట్ వాడాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, నష్టాలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, రాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్, మాడిఫైడ్ సైలెన్సర్ల వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం నిషిద్ధమని స్పష్టం చేశారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ మార్కింగ్స్, లైన్ క్రాసింగ్, సిగ్నల్ క్రాసింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను యంత్రాల ద్వారా ప్రదర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాహనాలకు ఉపయోగించాలని సూచించారు. సైబర్ నేరాల విభాగంలో భాగంగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్ స్కీమ్స్, ఆన్లైన్ ఉద్యోగ మోసాలు, డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించారు. 112/100, 1930, 1972 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులను భాధ్యతగా ప్రోత్సహించాలి

### అమలాపురంలో జోనల్ స్థాయి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ సెలక్షన్స్ ప్రారంభించిన ఏఎస్పీడీ



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సీడబ్ల్యుఎస్ఎన్ చిన్నారుల జోనల్ స్థాయి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ సెలక్షన్స్‌ను ఏఎస్పీడీ రవీంద్రనాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఎస్పీడీ రవీంద్రనాద్‌రెడ్డి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా సంయుక్తంగా విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు వివిధ రకాల కార్యక్రమాలను చేపడుతుందన్నారు. దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే ఈ విధమైన కార్యక్రమాన్ని సహిత విద్య ద్వారా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మమ్మీలు మాట్లాడుతూ జిల్లాలోని 22 భవిత కేంద్రాల ద్వారా 486 మంది చిన్నారులకు విద్యను అందిస్తున్నామని, అలాగే అవసరమైన వారికి ఫిజియోథెరపీ సేవలను అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ఆరేళ్ల నుంచి 18 సంవత్సరాల వయస్సు ఉన్న 3,108 మంది సీడబ్ల్యుఎస్ఎన్ చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. సహిత విద్య స్టేట్ కన్సల్టెంట్ వై.నరసింహ మాట్లాడుతూ అందులో భాగంగా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులను ప్రోత్సహించేందుకు బేస్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. బేస్‌క్యాంప్‌లో పాల్గొనే చిన్నారులను ఎంపికకు (100, 200, 400, 800 మీటర్ల) పరుగు పందెం, లాంగ్‌జంప్, షార్ట్‌ఫుట్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతో పాటుగా పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన 150 మంది సీడబ్ల్యుఎస్ఎన్ చిన్నారులు పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సమావేశంలో సమగ్ర శిక్షా సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏఎంఓ పి.రాంబాబు, పాఠశాల హెచ్‌ఎం భమిడిపాటి రామకృష్ణ, స్టేట్ స్పోర్ట్స్ కన్సల్టెంట్ శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వందేళ్ల సుదీర్ఘ పోరాటం సీపీఐ



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎటపాకబీ సీపీఐ ది వందేళ్ల సుదీర్ఘ పోరాటమని సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం ఎటపాక మండలం లక్ష్మీపురంలో సీపీఐ వంద వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముందుగా పార్టీ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించిందని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. కందుకూరి సుదీర్ మాట్లాడుతూ నైజాంకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం ఉద్యమాలు చేశారని తెలిపారు.అలాగే సీపీఐ పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, ఎంపీటీసీ కంటే రాజు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే మోబిన్, వల్లభనేని సత్యనారాయణ, వరద బ్రహ్మం, సవలం శ్రీకాంత్, కుర్సం ముత్తు వాసం వెంకట్రావు, నాగేష్, రామకృష్ణ, రంజిత్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## కరెక్ట్ టైంలో జగన్ ట్వీట్... మ్యాటర్ ఏంటి?





వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఏపీ రాజకీయాల్లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు. రెండు సార్లు ఓటమి వైసీపీని వరించింది. ఒకసారి విజయం దక్కింది. ఇక 2029 ఎన్నికల మీద వైసీపీ ఫుల్ ఫోకస్ ఉంది. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే పనిలో వైసీపీ ఉంది అని గడచిన కొంతకాలంగా ఆ పార్టీలో జరుగుతున్న పరిణామాలు తెలియచేస్తునాయి. మరో వైపు చూస్తే ఏపీలో బలమైన సామాజిక వర్గంగా కాపులు ఉన్నారు. వారికి దగ్గర అయిన పార్టీదే విజయం అని అనేక ఎన్నికలు రుజువు చేశాయి. వంగవీటి రంగా ఆ సామాజిక వర్గానికి చెందిన వారికి ఆరాధ్య నాయకుడు. నిజం చెప్పాలంటే బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రంగా ఎంతగానో పాటుపడ్డారు. ఆయన అంటే కులాలకు మతాలకు అతీతంగా అంతా గౌరవిస్తారు. అలాంటి నేపథ్యంలో వంగవీటి రంగా జయంతి వర్ధంతులను అంతా నిర్వహిస్తారు. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలు కూడా హాజరవుతారు. ఇక రాజకీయ పార్టీల అధినేతలు కూడా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూంటారు. ఇపుడు చూస్తే వైసీపీ అధినేత జగన్ రంగాకు నివాళి అర్పిస్తూ చేసిన ఒక ట్వీట్ ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశం అయింది.

**పేదల గొంతుక అంటూ :**

వైఎస్ జగన్ చేసిన ట్వీట్ లో రంగాను గొప్పగా కీర్తించారు. పేద ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలిచిన గొప్ప నాయకుడు వంగవీటి మోహన రంగా గారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అని ఆయన చేసిన ఈ ట్వీట్ తెగ వైరల్ అవుతోంది. ఇక రంగా 1988లో దారుణ హత్యకు గురి అయ్యారు. ఆయన అభిమానులు ఇపుడు అన్ని పార్టీలలో ఉన్నారు. ఆయన రాజకీయ వారసుడిగా జనం ముందుకు వచ్చిన కుమారుడు వంగవీటి రాధా వైసీపీలో ఉన్నప్పుడు రంగా జయంతులు వర్ధంతులు పార్టీ తరఫున అధికారికంగానే నిర్వహించేవారు. అయితే రాధా వైసీఈని వీడిన తరువాత వైసీపీ అధికారంలో ఉన్నపుడు రంగా గురించిన కార్యక్రమాలు పెద్దగా అయితే లేవని అంటారు. ఆ పార్టీకి చెందిన వారు ఎవరికి వారుగానే రంగాను స్మరించుకున్నారు. ఇక అధినాయకత్వం స్థాయిలో రంగాకు నివాళి అర్పించడం అన్నది కూడా ఇటీవల కాలంలో జరగలేదు అని అంటున్నారు. అలాంటిది జగన్ రంగా వర్ధంతి వేళ ఆయనకి నివాళులు అర్పించడం అంటే ఇది రాజకీయంగా అతి పెద్ద చర్చకు తావిస్తోంది.

**రంగానాడు వేళ :** విశాఖలో రంగానాడు పేరుతో భారీ సభను నిర్వహిస్తున్నారు. దానికి రంగా కుమార్తె ఆశాకిరణ్ హాజరవుతున్నారు. ఆమె గత కొంతకాలంగా ప్రజా జీవితంలోకి రావడానికి చూస్తున్నారు. ఆ మధ్యన గోదావరి జిల్లాలలో ఆమె పర్యటిస్తూ రంగా ఆశయాల సాధన కోసం పనిచేస్తాను అని చెప్పారు. ఏ రాజకీయ పార్టీలో తాను లేను అని కూడా చెప్పారు. అయితే ఆశాకిరణ్ ని వైసీపీలో చేర్చుకోవాలని చూస్తున్నారు అన్న చర్చ కూడా ఉంది. ఆమె సోదరుడు రాధా టీడీపీలో ఉన్నారు. దాంతో వైసీపీ ఒక ఆప్షన్ గా ఆమెకు ఉండొచ్చని అంచనా కడుతున్నారు. కానీ ఈ విషయంలో మాత్రం ఆశాకిరణ్ ఏమీ చెప్పడంలేదు, రాధా రంగా మిత్రమండలి సలహా సూచనల మేరకు తాను పనిచేస్తాను అని అంటున్నారు. అయితే రంగానాడు జరుగుతున్న వేళ రంగా వర్ధంతి సందర్భంగా జగన్ వేసిన ఈ ట్వీట్ తో ఏపీ రాజకీయాల్లో కొత్త సంకేతాలు ఏమైనా ఇస్తున్నారా అన్నది కూడా చర్చగా ఉంది. రంగానాడు తరువాత జరగబోయే పరిస్థితులు పరిణామాలు ఏ దిశగా సాగుతాయో చూడాల్సి ఉంది. మొత్తం మీద జగన్ వేసిన ఈ ట్వీట్ మాత్రం రాజకీయ ఆసక్తిని పెంచడమే కాకుండా సర్వత్రా చర్చకు కూడా ఆస్కారం కల్పిస్తోంది అని అంటున్నారు.

## ఎడిటర్ వాయిస్

# అమరావతి పక్కన మహానగరం

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ గా చేయాలని విజాయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ కోరుతున్నారు. అమరావతి రాజధాని దీర్ఘకాలంలోనే అందుబాటులోకి వస్తుందని అందరికీ తెలుసు. దాదాపుగా యాభై వేల ఎకరాలు ప్రస్తుతం ఉన్నాయి. మళ్ళీ భూసేకరణ చేపడుతున్నారు. టోటల్ గా ఎక్కడకు ఆగుతుందో తెలియదు. దాంతో పాటు ఆయా భూములలో అభివృద్ధి సాగాలి అంటే మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇవన్నీ అయ్యేసరికి ఎంత కాలం పడుతుంది అన్నది ఎవరూ చెప్పలేరు. అయితే ఏపీకి రాజధానిగా అమరావతి కళ్ల ముందు కనబడుతోంది. ఆ తృప్తి ఉంది. అలాగే మెల్లగా నిర్మాణాలు జరుగుతున్నాయి కాబట్టి అది ఏదో నాటికి అతి పెద్ద నగరంగా మారక తప్పదు. కానీ వర్తమానంలో చూస్తే అమరావతికి ఏమీ ప్రాజెక్టులు రావడం లేదు, ఐటీ సెక్టార్ అంతా విశాఖకు తరలిపోతోంది. అలాగే పరిశ్రమలు కూడా అటే వెళ్తున్నాయి. అలాగే ఇతర పరిశ్రమలు ఏవైనా ఉంటే రాయలసీమ వైపు వెళుతున్నాయి. కియా లాంటివి దానికి ఉదాహరణ. మరి అమరావతి పరిసర ప్రాంతాలలో అభివృద్ధి జరగాలి కదా అన్న ప్రశ్నకు జవాబు మరో మహా నగరం అని అంటున్నారు. అదే గ్రేటర్ విజయవాడ అని అంటున్నారు.

**డిమాండ్ భారీగానే :**

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ గా చేయాలని విజాయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ కోరుతున్నారు. విజయవాడ నగరానికి ఒక సుస్థిరమైన ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కోసం గ్రేటర్ సిటీ అవసరమని ఆయన అంటున్నారు. ఈ మేరకు ఆయన విజయవాడ తూర్పు శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో కలసి వినతిపత్రం అందించారు. గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పై సత్వరమే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని ఆయన ఈ సందఠరేగా కోరారు. విజయవాడ నగర పరిసరాలలోని 75 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటు జరిగితే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన చెప్పారు.

**ప్రభుత్వం సుముఖత :** విజయవాడను గ్రేటర్ సిటీగా చేసేందుకు కూటమి ప్రభుత్వం సుముఖంగా ఉందని అంటున్నారు. దీని వల్ల అమరావతి రాజధాని పక్కనే మరో మహా నగరం రెడీమేడ్ గా ఉంటుందని అంటున్నారు అలాగే రానున్న రోజులలో ఇన్వెస్టర్లు గ్రేటర్ సిటీ వైపు చూస్తారు అని అంటున్నారు. ఆ విధంగా విజయవాడ అభివృద్ధి సాధిస్తుందని గుంటూరు సహా ఇతర ప్రాంతాలు కూడా ప్రగతిపథంలో సాగుతాయని అంటున్నారు. దీని వల్ల అమరావతి పూర్తి స్థాయిలో సిద్ధమయ్యేలోగా పక్కన ఉన్న విజయవాడతో కలుపుకుని రాజధాని హెూదా దక్కుతుందని ప్రజలు కూడా ఆనందంగా ఉంటారని ఆలోచిస్తున్నారు.

**నంబర్ వన్ పొజిషన్ గా :** ఈ రోజున చూస్తే విజయవాడ కార్పోరేషన్ కేవలం యాభై వార్డులతో ఉంది. విశాఖ కార్పోరేషన్ గ్రేటర్ హెూదాను దక్కించుకుని 99 వార్డులతో విస్తరించింది. దాంతో ఏపీలో గ్రేటర్ సిటీ అంటే విశాఖనే ఉంది. మరో 75 గ్రామాలను కలుపుకుని విజయవాడ విస్తరిస్తే మాత్రం ఏకంగా వందకు పైగా వార్డులతో అతి పెద్ద గ్రేటర్ సిటీగా అవతరిస్తుంది అని అంటున్నారు. దాంతో విజయవాడ ఏపీకే టాప్ సిటీ అవుతుందని ఏపీ వైపు చూసే పారిశ్రామిక వేత్తలకు తొలి ఆప్షన్ గా విజయవాడ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇక ఇప్పటికే విశాఖ సహా ఇతర ప్రాంతాలలో అభివృద్ధి బాగా జరుగుతోంది కాబట్టి అమరావతి పరిసర ప్రాంతాలలో కూడా ప్రగతి ఊపందుకోవాలంటే గ్రేటర్ విజయవాడకు జై కొట్టాల్సిందే అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రతిపాదన ఎపుడు కార్యరూపం దాలుస్తుందో.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# 60 ఇయర్స్ హిస్టరీ అంటున్న టీడీపీ తమ్ముడు

ఈ నేపథ్యంలో కలమట టీడీపీ నుంచి దూరం అవుతారు అని ప్రచారం సాగుతోంది. దాని మీద స్ట్రాంగ్ గా ఆయన కౌంటర్ ఇచ్చారు. తాను టీడీపీని వీడిపోను, రాజకీయాలను అంతకంటే వీడేది లేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో చరిత్ర చాలా ముఖ్యమే. వాటినే కొలమానంగా తీసుకుని తమ క్రెడిట్‌ని చెప్పుకుంటారు. అందు వల్ల కాలంతో గేలం వేసి మరీ పదవులు అందుకోవాలని చూస్తారు. అదేదో సినిమాలో థర్టీ ఇయర్స్ హిస్టరీ అని ఇక పాపులర్ డైలాగ్ ఉంది. ఇపుడు రాజకీయాలో కూడా తమది 60 ఇయర్స్ హిస్టరీ అంటున్నారు టీడీపీ తమ్ముడు. ఆయన సీరియస్ గానే ఈ స్టేట్మెంట్ ఇస్తున్నారు. ఇంతకీ ఆయన ఎవరు అంటే శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ మూర్తి . ఆయన ఎమ్మెల్యేగా గతంలో గెలిచి ఉన్నారు. అయితే ప్రస్తుతం మాత్రం ఖాళీగా ఉన్నారు.

**టీడీపీ నుంచే :**

ఇక కలమట ఫ్యామిలీ గతంలో అనేక సార్లు పాతపట్నంలో గెలిచింది. తొలిసారిగా 1978లో కలమట మోహన రావు ఇండిపెండెంట్‌గా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ తరువాత టీడీపీలో చేరి 1989, 1994లలో మరో రెండు సార్లు గెలిచారు. ఇక 1999, 2004లో కూడా మరో రెండు సార్లు గెలిచారు. అలా చూస్తే అయిదు సార్లు కలమట మోహన రావు గెలిచి బలంగానే జెండా పాతారు. ఆయన వారసుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన కలమట వెంకట రమణ మూర్తి 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2017 నాటికి టీడీపీలో చేరిపోయారు. 2019 ఎన్నికల్లో టీడీపీ టికెట్ ని సాధించి పోటీ చేశారు. కానీ వైసీపీ చేతిలో ఓటమి పాలు అయ్యారు. 2024 ఎన్నికల్లో మామిడి గోవిందరావుకు టీడీపీ టికెట్ ఇచ్చింది. ఆయన గెలిచారు. టికెట్ ఆశించిన కలమటకు శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. తాజాగా కొత్తగా పార్టీ కమిటీలు ప్రకటించడంతో జిల్లా ప్రెసిడెంట్ గా మోదవలస రమేష్‌కి పీఠం దక్కింది. దాంతో కలమట ఖాళీ అయిపోయారు.

**టీడీపీతోనే అంటూ :**

ఈ నేపథ్యంలో కలమట టీడీపీ నుంచి దూరం అవుతారు అని ప్రచారం సాగుతోంది. దాని మీద స్ట్రంగ్ గా ఆయన కౌంటర్ ఇచ్చారు. తాను టీడీపీని వీడిపోను, రాజకీయాలను అంతకంటే వీడేది లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబానికి అరవై ఏళ్ళ రాజకీయ చరిత్ర ఉందని అన్నారు. పాతపట్నంలో ఎవరూ గెలవనన్ని సార్లు గెలిచిన తమది రాజకీయ కుటుంబం అన్నారు. తాను మళ్ళీ జనంలో ఉంటాను, క్యాడర్ తో మమేకం అవుతాను అని ఆయన ప్రకటించారు.

**వర్గ పోరు స్టార్ట్ :**

ఇదిలా ఉంటే సిట్టింగ్ ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కలమటకు మధ్య గ్యాప్ ఉందని అంటున్నారు. ఆయనకు టికెట్ ఇప్పించింది జిల్లా టీడీపీలో పెద్ద నేతలు దాంతో పాటు అధినాయకత్వం కూడా మద్దతు ఇవ్వడంతో కలమటకు టికెట్ దక్కలేదు. ఇక నామినేటెడ్ పదవి కూడా ఏదీ దక్కలేదని ఆయన అనుచరుల్ అసంత ృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో పాతపట్నం నుంచే పోటీ చేయాలని కలమట నిర?యించుకున్నారు అని వారు అంటున్నారు. అయితే సొంత పార్టీలోనే ప్రత్యర్థులు ఆయన వైసీపీలోకి వెళ్తారు అని ప్రచారం చేయడంతో కలమట స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు అని అంటున్నారు. అయితే వైసీపీ కూడా ఆయనను తీసుకోదని అంటున్నారు. అక్కడ రెడ్డి శాంతి ఉన్నారని ఆమెకే టికెట్ కన్ ఫర్మ్ అని అంటున్నారు. మొత్తానికి కలమట తండ్రి అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు, తనయుడు మాత్రం ఒకే ఒకసారి గెలిచారు. మరి అరవయ్యేళ్ల రాజకీయాన్ని ఆయన ఎంతవరకూ కొనసాగిస్తారు అన్నదే చర్చగా ఉంది.

### ఆఫ్రికా అబ్బాయి నోట..

## ఇండియా గొప్పతనం పాట..

### లోకేష్ ట్వీట్ వైరల్

పాశ్చాత్య మీడియా ముఖ్యంగా యూరప్, అమెరికన్స్ ఇండియాలోని పేదరికాన్ని ఎలుగెత్తిచాటడానికి ముందు ఉంటారు. ఇక్కడ ఆహార అలవాట్లపై గేలిచేస్తారు. హేళనగా పోస్టులు చేస్తారు. స్ట్రీట్ ఫుడ్ పై వెక్కిరింతలు చేస్తారు. కానీ ఇండియాలోని ఈ గొప్పతనం అందరికీ అర్థం కాదు. ఈ అభివ ృద్ధి చెందిన దేశాలు.. మన భారత సంస్క ృతి సంప్రదాయాలపై ఎప్పుడూ పడి ఏడుస్తూనే ఉంటాయి. కానీ నిజమైన భారత ఎలా ఉందో చూసి మరీ ఒక్క పాటతో కీర్తించాడు ఓ ఆఫ్రికా బాలుడు. అతడి పాట ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నారా లోకేష్ ట్వీట్ తో అదిప్పుడు చర్చనీయాంశైమంది.

ప్రస్తుతం సోషల్ మీడియాలో భారత్ పై ప్రతీకూల ప్రచారం చేసేవారు చాలా మంది కనిపిస్తుంటారు. మన స్ట్రీట్ ఫుడ్, రద్దీగా ఉండే రోడ్లు, పరిశుభ్రత , మన సంప్రదాయాలను తక్కువ చేసి చూపిస్తూ వీడియోలు చేయడం విదేశీయులకు ఒక ట్రెండ్ గా మారింది.

అయితే ఇండియా అంటే కేవలం నెగెటివిటీ మాత్రమే కాదు.. ఇక్కడ అపారమైన ప్రేమ, ఆత్మీయత, అదుతేమైన సంస్క ృతి ఉన్నాయని ఓ ఆఫ్రికా యువకుడు చాటి చెప్పాడు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో అబ్బాయి ఫిదా ఆంధ్రప్రదేశ్ ను సందర్శించిన ఒక ఆఫ్రికా యువకుడు ఇక్కడ ప్రజల ఆదరణకు ముగ్ధుడైపోయాడు. కొందరు పనిగట్టుకొని ఇండియాపై విషం చిమ్ముతున్న తరుణంలో ఆయన తన అనుభవాన్ని ఒక అందమైన పాట రూపంలో మలిచాడు. ఈ పాటలో ఆయన భారత దేశ గొప్పతనాన్ని ఇక్కడి ప్రజల ఆత్మీయతను కొనియాడారు. విదేశీయులు మన దేశాన్ని చూసి వెక్కించడం కాదు.. మన సంస్క ృతిని గౌరవించాలని ఆయన ఈ వీడియో ద్వారా సందేశాన్ని ఇచ్చారు.

మంత్రి నారా లోకేష్ ప్రశంసలు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దీనిని తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. మన రాష్ట్రానికి వచ్చిన అతిథి ఇలాంటి సానుకూల సందేశాన్ని ఇవ్వడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. 'భారతదేశంపై విషం చిమ్మే వారికి ఈ వీడియో ఒక కనువిప్పు. మన సంస్క ృతి మరియు ఆతిథ్యం ఎంత గొప్పవో ఈ ఆఫ్రికా సోదరుడు తన పాటతో నిరూపించారు' అని పేర్కొన్నాడు. ప్రపంచం మనల్ని ఎలా చూసినా.. మన దేశంలోని వైవిధ్యం, మానవత్వం ఎప్పుడూ గొప్పవే అని ఇలాంటి సంఘటనలు నిరూపిస్తుంటాయి. కేవలం లోపాలను మాత్రమే వెతికే వారికి, ఈ ఆఫ్రికా యువకుడి పాట ఒక బలమైన సమాధానంగా నిలిచింది.

# నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు నారా భువనేశ్వరి శంకుస్థాపన



**నిమ్మకూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కృష్ణా జిల్లా నిమ్మకూరులో ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పర్యటించారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని సూచించారు. స్కూల్ చదువు పూర్తిచేసుకునే సమయానికి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. చిన్నప్పుడు వేసవి సెలవులకు నిమ్మకూరు వచ్చేవాళ్లమని.. ఆర్టీసీ బస్సులో వెళ్లి పామర్రులో సినిమా చూసేవాళ్లమంటూ నాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్నామని చెప్పారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను సీఎం, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.




# మెంతుల నీళ్లను రోజూ తాగితే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..

మనం వంటల్లో వాడే వివిధ రకాల దినుసుల్లో మెంతులు కూడా ఒకటి. దాదాపు ఇవి ప్రతి ఒక్కరి వంట గదిలో ఉంటాయని చెప్పవచ్చు. ఇవి కొద్దిగా చేదు రుచిని కలిగి ఉంటాయి. కనుక వీటిని వంటల్లో ఉపయోగించడానికి చాలా మంది ఇష్టపడరు. చేదుగా ఉన్నప్పటికీ మెంతులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతుల్లో ఫైబర్, విటమిన్లతోపాటు ఐరన్, మెగ్నిషియం వంటి లవణాలు కూడా ఉంటాయి. మెంతులను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరంలో వాపులు తగ్గుతాయి. అంతేకాకుండా మెంతులను నేరుగా తీసుకోవడంతోపాటు మెంతి నీటిని తాగడం వల్ల కూడా మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మెంతి నీటిని తీసుకోవడం వల్ల మనకు ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**జీర్ణశక్తి, అధిక బరువుకు..**

మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. మెంతుల నీటిని తాగడం వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ నీటిని తాగడం వల్ల శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. మెంతినీరు తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. శరీరంలో జీవక్రియల వేగం పెరుగుతుంది. అంతేకాకుండా శరీరంలో పేరుకుపోయిన కొవ్వు నిల్వలు కూడా తగ్గుతాయి. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. అతిగా తినేవారు మెంతి నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారికి మెంతినీరు ఎంతో సహాయపడుతుంది. మెంతినీటిని తాగడం వల్ల శరీరంలో చెడు



కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**షుగర్ ఉన్నవారికి..**

మెంతినీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధిగ్రస్తులు మెంతి నీటిని తాగడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. డయాబెటిస్ తో పాటు ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి మెంతినీరు ఎంతో దోహదకరంగా ఉంటాయి. మెంతినీటిలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్, ఉబ్బసం, శరీరంలో వాపులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. కనుక మెంతినీటిని ప్రతిరోజూ తీసుకునే ప్రయత్నం చేయడం వల్ల నొప్పుల నుండి ఉపశమనాన్ని పొందవచ్చు. శరీరంలో హార్మోన్ల సమస్యలను తగ్గించడంలో కూడా మెంతి నీరు మనకు సహాయపడుతుంది. ముఖ్యంగా నెలసరి ఆగిపోయే ముందు, ఆగిన తరువాత మహిళల్లో అనేక హార్మోన్ల సమస్యలు వస్తూ ఉంటాయి. అలాంటి వారు మెంతి నీటిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది.

**చర్మ ఆరోగ్యానికి..**

మెంతినీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ సమస్యలు రాకుండా ఉంటాయి. మొటిమల సమస్యతో బాధపడే వారు మెంతి నీటిని తాగడం వల్ల మొటిమలు తగ్గుతాయి. జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కూడా మెంతినీరు మనకు సహాయపడుతుంది. మెంతినీటిని తాగడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు వేగంగా పెరుగుతుంది. చుండ్రు, దురద వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. మెంతినీటిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటుంది. ఈ విధంగా మెంతినీరు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఈ నీటిని ప్రతిరోజూ తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు చెబుతున్నారు. ఒకటి లేదా రెండు టీ స్పూన్ల మెంతులను ఒక గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని వడకట్టి తీసుకోవాలి. అంతేకాకుండా గ్లాస్ నీటిలో మెంతులను వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు.

### పేదల పక్షాన పోరాడిన నాయకుడు

# వంగవీటి మోహన్ రంగా

### వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు చిర్ల



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా గోపాలపురం సెంటర్లో గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ఈ సందర్భంగా మోహన్ రంగా సేవలను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.వంగవీటి మోహన్ రంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మోహన్ రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని తెలిపారు. అనంతరం గోపాలపురం సెంటర్లో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉత్తమ కార్యకర్తగా ప్రశంసా పత్రం

# అందుకున్న మెట్ల రమణబాబు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబుకు ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాన్ని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే టీడీపీకి అసలైన బలం అని అన్నారు. మెట్ల రమణబాబు పార్టీ కోసం నిరంతరం సేవలందిస్తూ ఆదర్శ కార్యకర్తగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ అధ్యక్షులు పెచ్చెట్టి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, కర్రి దత్తుడు, చింతా శంకర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కిడ్నీ వ్యాధి బాధితునికి మంత్రి సుభాష్

# రూ. 10 వేలు సహాయం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామానికి చెందిన కమ్మసత్తి ప్రసాద్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ప్రసాద్ ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ శుక్రవారం రూ. 10 వేలు చెక్కు అందజేశారు. మెరుగైన వైద్య సేవల కోసం కాకినాడ ఆసుపత్రికి పంపించి వైద్య సేవలు అందించారు. ఆర్థిక సహాయంతో పాటు, ఆసుపత్రికి పంపించి వైద్య సేవలు అందేలా సహకరించిన మంత్రి సుభాష్ ప్రసాద్ కుటుంబ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

### వాకాడ వారి పాలెం నందు

# అనుమానిత డెంగ్యూ కేసు నమోదు





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వానపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని బిళ్ళకుర్రు ఉపకేంద్ర పరిధి లో వాకాడ వారి పాలెం నందు అనుమానిత డెంగ్యూ కేసు నమోదు అయినది ఏరియా లో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వర రావు కొత్తపేట మలేరియా సబ్ యూనిట్ అధికారి యస్.రాజబాబు పర్యటించారు.ఆ ఏరియా లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమ నిర్వహణ తో పాటు, ఇంటింటి సందర్శన ల ద్వారా దోమల లార్వా గుర్తింపు, అబేట్ స్ప్రేయింగ్, ఇండోర్ స్ప్రేయింగ్ వంటి చర్యలు చేపట్టవల్సిందిగా ఆదేశించారు. ఈ విషయంలో పంచాయితీ సహకారం తీసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు ఇళ్ళ శ్రీను,ఆశా డి.మంగాదేవి పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రజల విజ్ఞప్తులు, ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం గ్రీవెన్స్ దే'గా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు కమిటీ కార్యదర్శి సిర్రా సురేష్, అధికార ప్రతినిధి వనుం వీరబ్రహ్మం, కూటమి పార్టీ శ్రేణులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

### రెడ్డి సుబ్రహ్మణ్యం అనంత కుమారి కలిసి సత్కరించిన

# జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గుత్తుల సాయి శుక్రవారం టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మరియు ఏపీ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి దంపతులను కొత్తపేటలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా గుత్తుల సాయి రెడ్డి సుబ్రహ్మణ్యం, అనంతకుమారి దంపతులకు శాలువాలు కప్పి, పూలబొకే అందజేసి, అయినవిల్లి వినాయకుడి చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. కోనసీమ జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ భేటీలో చర్చ జరిగింది. నూతన పదవిని చేపట్టిన గుత్తుల సాయి ని రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు హృదయపూర్వకంగా అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, తాడి జానకిరామ్, గోనె మడతలరాజు, యాళ్ల ఉదయ్‌తోపాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరణం చేయాలి

### ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు వినతి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కార్యాలయంలో శుక్రవారం నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మద్దుల సుబ్బారావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పోలవరం ప్రాజెక్టు అని నామకరణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి జీవ నాడిగా రూపొందుతుందన్నారు. ఆ ప్రాజెక్ట్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెడితే చారిత్రక నిర్ణయంగా నిలుస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో త్యాగానికి, నిరాహార దీక్షకు, భాషా గౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగు జాతి స్వాభిమానం కోసం ఆయన చేసిన త్యాగం ఫలితం గానే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఆవిర్భ వించిందన్నారు. తెలుగు ప్రజల హక్కుల కోసం 58 రోజుల నిరా హార దీక్ష చేసి తన ప్రాణాలనే అర్పించిన అమరుడన్నారు. తరతరా లకు గుర్తుండిపోయేలా రాష్ట్ర గర్వానికి ప్రతీకగా నిలిచే ఒక మహా ప్రాజెక్టుకు నామకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు, ఇం టర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మద్దుల సుబ్బారావు, బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, కంకటాల మురళీకృష్ణ, నార్కెడిమిల్లి గోవిందు, పసుమర్తి సురేషు, పేకేటి సాయి కిషోర్, బోడా లలిత శంకర్ పాల్గొన్నారు.

# నర్సిపూడి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

### రావులపాలెం సి.ఐ విద్యాసాగర్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ జిల్లా యస్పి రాహుల్ మీనా డియస్పి సుంకర మురళీమోహన్ అ అదేశాలమేరకు ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించి గ్రామ పంచాయతీలో పల్లెనిద్ర చేస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు తెలిపారు. మనం వాడుతున్న ఫోన్లకు ఏ విధమైన లింకు మెసేజ్లు వచ్చిన వాటిని ఓపెన్ చేయడం గాని ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ అడినా చెప్పచేయకూడదని అలా చెప్పగానే బ్యాంకు ఖతాలో డబ్బులు పోతాయని తెలిపారు.అలాగే మన పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు బయట పరిస్థితులు ఎలా ఉంటున్నాయి అనేదానిపై పిలల్లకు అవగాహన కల్పించి పిల్లలు తప్పుదారి పట్టకుండా ఏ విధమైన కేసుల్లో ఇరుక్కోకుండా చూడాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉందని ఆయన వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనం నడిపేవారందరు హెల్మెట్ తప్పనిసరిగా దరించాలని సూచించారు రోడ్డు ప్రమాదాలపై కుడా అవగాహన కల్పించారు అమ్మాయిల పట్ల తప్పుగా ప్రవర్తించినా ఈవ్ టీజింగ్ చేసే వారిని విడిచిపెట్టెది లేదని అన్నారు నర్సిపూడి గ్రామంలో కొంతకాలంగా వివిధ మాధ్యమాల ద్వారా కులాల మధ్య విబేదాలు అలజడిలు సృష్టించే ప్రయత్నం జరుగుతుందని వారిపై నిఘా ఉంచామని అవసరమైతే వారిపై కేసులు పెడతామని చట్టాన్ని ఎవరు చేతుల్లో తీసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చట్టం తాను పని తాను చేసుకు పోతుందని గ్రామంలో ఏ విధమైన కులవివాదాలు కానీ గొడవలు గాని సృష్టించేవారిని ఉపేక్షించేది లేదని సి.ఐ విద్యాసాగర్ హెచ్చరించారు ఆలమూరు య.ఐ జి నరేష్ మాట్లాడుతూ నర్సిపూడి గ్రామపంచాయతీ వద్ద సిఐ విద్యాసాగర్ తో పాటు తాను వారి సిబ్బందితో కలిసి పల్లెనిద్ర చేస్తున్నామని గ్రామస్తులకు ఏ విధమైన సమస్యలు ఉన్న ఇక్కడ రిజిస్టర్ చేసుకుంటామని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలమూరు ఎస్సై జి.నరేష్ సర్పంచ్ కె.శ్రీను, ఎంపిటిసి ఎమ్.సుబ్బారావు, పంచాయతీ సెక్రటరీ దేవి శ్రీ శబరి, టిడిపి నాయకులు దున్నె స్వామినాయుడు, జనసేన నాయకులు ఉండమట్ల బాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల నాయకుడు మోహన్ రంగా : ఎమ్మెల్సీ తోట



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు జిన్నూరి సాయి బాబా నేతృత్వంలో వీఎం రంగా వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండపేట కరాచీ సెంటర్ లో ఉన్న రంగా విగ్రహానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ఓ వర్గానికి నాయకుడు కాకుండా అన్ని వర్గాల్లో రంగా పేరు ప్రతిష్టతలు సాధించారని పేర్కొన్నారు. రంగా హత్య అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆయనను హత్య చేసిన పార్టీ ఈ రాష్ట్రం లో తుడిచిపెట్టుకు పోయిందన్నారు. రంగా విగ్రహాలు ఈ రాష్ట్రంలో 2 లక్షలు ఉన్నాయన్నారు. ఆయన పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు అభ్యుదయ సంఘం నాయకులు సిరంగు శ్రీనివాస్, అధికారి శ్రీనివాస్, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, న్యాయవాది టపా గోవిందరావు, లంక రాము, శెట్టి నాగేశ్వరరావు, వైసిపి నాయకులు టేకిముడి శ్రీనివాస్, కౌన్సిలర్ మెండు బాపిరాజు, వైసిపి నాయకులు సిరిపురపు శ్రీనివాస్, తణుకు అశోక్, కోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### రాత్రి పగలు తేడా లేకుండా

# మట్టి మాఫియా అక్రమ రవాణా



బోడిపాలెం వంతెనపై యదేచ్ఛగా తిరుగుతున్న 10 టైర్ బళ్ళు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మందపల్లి, కేదార్లంక, నారాయణలంక లంక భూముల్లో యదేచ్ఛగా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ మట్టి రవాణా కొనసాగుతుంది. దీనికి అధికారులు రాజకీయ నాయకుల అండదండలతో ఈ మట్టి మాఫియా కొనసాగుతుందని బలహీన స్థితిలో ఉన్న బోడిపాలెం బ్రిడ్జి కూలిపోవడం ఖాయమని గ్రామాలకు రాకపోకలు ఉండవని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు లంక ప్రాంత వసూలు కోరుకుంటున్నారు.

# రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిన సంచలన నాయకుడు రంగా పేదల పెన్నిధిగా, అన్ని వర్గాలకు నేనున్నానని అండగా నిల్చిన నేత, సంచలన నాయకుడు వంగవీటి మోహన రంగా అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.శుక్రవారం వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా వాడపాలెంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాడు రంగా ప్రజలకు చేసిన సేవలకుగాను గతించి సుమారు నాలుగు దశాబ్దాలు గడిచినా ఈనాటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారని కొనియాడారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగే క్రమంలో దుష్టశక్తుల చేతుల్లో అశువులు బాశారని అవేదన వ్యక్తం చేశారు. రంగా జీవించి ఉంటే రాజకీయాల్లో ఉన్నతస్థానానికి ఎదిగేవారని, రాష్ట్రానికి సేవలు అందించేవారని పేర్కొన్నారు. ఆయనకు ఆత్మశాంతి లభించాలన్నారు.వంగవీటి మోహన రంగా, ఆయన కుమారుడు రాధాలతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు.ప్రజలందరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రంగాకు నివాళులర్పించిన బండారు శ్రీనివాస్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిన సంచలన నాయకుడు రంగా పేదల పెన్నిధిగా,అన్ని వర్గాలకు నేనున్నానని అండగా నిల్చిన నేత, సంచలన నాయకుడు కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భముగా రంగా విగ్రహని కు పూలమాల వేసి నివాళులు అర్పించినారు నాడు రంగా ప్రజలకు చేసిన సేవలకుగాను గతించి సుమారు నాలుగు దశాబ్దాలు గడిచినా ఈనాటికి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉన్నారని కొనియాడారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగే సందర్భంగా ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.

# అక్షర స్కూల్లో వీరబాలదివాస్ కార్యక్రమం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వీరబాల దివాస్ చరిత్రలో అత్యంత సాహసోపేతమైన ఆత్మత్యాగమని సీనియర్ బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ అన్నారు. సిక్కుల పదవ గురువు, గురు గోవింద్ సింగ్ కుమారులు సాహిబ్‌జాదా జోరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్ త్యాగాన్ని గౌరవిస్తూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న వీర్ బాల్ దివాస్‌ను జరుపుకుంటారన్నారు. వారు తమ విశ్వాసాన్ని కాపాడుకోవడం కోసం ప్రాణాలను అర్పించిన ధైర్యసాహసాలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని అన్నారు. బిజెపి రాష్ట్ర అద్యక్షులు మాదవ్ పిలుపుమేరకు జిల్లా అద్యక్షులు అడబాల సత్యనారాయణ సూచనలతో వీర బాల దివాస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.మండపేట అక్షర స్కూల్ లో ఈ ప్రోగ్రామ్ కో కన్వీనర్ కోన సత్యనారాయణ ఆద్వర్యంలో నిర్వహించారు.గురు గోవింద్ సింగ్ జయంతి సందర్భంగా, ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్‌గా పాటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ అదినేత వంక రాంబాబు, బిజెపి సీనియర్ నాయకులు వల్లభనేని రవీంద్ర బాబు, మాజీ బిజెపి కోకన్వీనర్ కంకటాల మురళీకృష్ణ, పట్టణ బీజేపీ మాజీవ్అద్యక్షులు మద్దుల సుబ్బారావు, గురజాపు శ్రీను పాల్గొన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# శాంతాశ్రమం పీఠాధిపతి జ్ఞానేశ్వరి మాతాజీ కన్నుమూత



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** శాంతి ప్రబోధ కులాలు, అమరజీవి, త్యాగమూర్తి పూజ్యశ్రీ మాతా జ్ఞానేశ్వరిదేవి శివైక్యం చెందారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం ప్రత్తిపాడు మండలం శాంతి ఆశ్రమంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం శాంతి ఆశ్రమం (పీస్ మిషన్) ప్రస్తుత పీఠాధిపతి జ్ఞానేశ్వరి మాతాజీ (95) శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. వృద్ధాప్యం కారణంగానే మాతాజీ మ ృతి చెందారని ఆశ్రమ వర్గాలు తెలిపాయి. శ్వాస తీసు కోవడంలో గురువారం ఇబ్బంది పడడంతో ఆమెను కాకినాడలోని సిద్దార్ధ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. ఆమె భౌతికకాయాన్ని భక్తుల సందర్శనార్థం తోటపల్లి ఆశ్రమంలోని మాతాజీ మందిరంలో భద్రపరిచారు. ఉత్తర పీఠాధిపతి వినమ్రానందసరస్వతి, ఆశ్రమ వర్గాల ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రం నలు మూలల నుంచి ఆధ్యాత్మిక గురువులు, స్వామీజీలు వస్తున్నందువల్ల శనివారం మాతాజీ అంతిమ సంస్కారాలను నిర్వహిస్తారని ఆశ్రమ ప్రతినిధులు తెలిపారు. ప్రత్తిపాడు మండలం తోటపల్లి కొండల్లో శాంతి ఆశ్రమాన్ని ఓంకార స్వామీజీ 1917లో ఏర్పాటు చేశారు. వ్యక్తి శాంతి ద్వారా విశ్వశాంతి అనే నినాదంతో సర్వమత సామరస్యానికి ప్రతీకగా ఆశ్రమం నడుస్తోంది. అప్పట్లో స్వామీజీ విదేశాల్లోనూ పర్యటించి విశ్వశాంతి భావజాలం విస్తరణకు ప్రచారం చేశారు. ఈ శాంతి ఆశ్రమానికి పిఠాపురం, కాకినాడ, విశాఖపట్నం, ఊటీలోని కోటగిరిలో అనుబంధ శాంతి ఆశ్రమాలు ఉన్నాయి. ఈ ఆశ్రమ వ్యవస్థాపకులు ఓంకార స్వామిజీ తన 87 ఏళ్ల ప్రజ్ఞావంతమైన జీవితం తర్వాత 10 జూన్ 1982న పరమపదించి మహాసమాధి' పొందారు. తదుపరి ఆ రోజు నుంచి ఆశ్రమ బాధ్యతలను జ్ఞానేశ్వరి మాతాజీ స్వీకరించారు. మాతా జ్ఞానేశ్వరిజీ గత 43 ఏళ్లుగా ఆశ్రమ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సుదీర్ఘ కాలపు వారి ఆధ్యాత్మికతను, మానవత్వాన్ని, ప్రపంచ శాంతిని పెంపొందించ డానికి చేసిన కృషి అజరామరం.





**పీస్ మిషన్ ... పీపుల్స్ మిషన్ ఇదే...!**

లోక కల్యాణం, ప్రపంచ శాంతిని సాధించ డానికి ఓంకార స్వామీజీ ప్రారంభించిన, మాతాజీ ముందుకు తీసుకెళ్లిన ఈ శాంతి ఆశ్రమం (పీస్ మిషన్) లోకశాంతి లక్ష్యాన్ని భవిష్యత్తు తరాలకు సజావుగా కొనసాగించడం, ప్రస్తుత తరుణంలో మాతాజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం సమాజం, ప్రభుత్వాల నైతిక బాధ్యతగా ఆధ్యాత్మిక వేత్తలు, భక్తులు అభిప్రాయ పడుతున్నారు. శాంతి ఆశ్రమానికి చెందిన భూములు, గృహాలు, ఇతర కట్టడాలు, మిగతా ఆస్తులూ ఎంతో పవిత్రమైనవి. వీటిని కేవలం ఆధ్యాత్మికత, సేవా కార్యక్రమాల కోసమే ఉద్దేశించి దాతలు దానం చేసారు. ఈ ఆస్తులు దుర్వినియోగం, పరుల అన్యాక్రాంతానికి గురి కాకుండా, స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆశ్రమ ఆస్తులను ఏ పవిత్ర ఆశయం కోసం ఉద్దేశించారో అవి ఆ మార్గంలోనే వినియోగించేలా చూడటమే మనం మాతాజీకి అర్పించే నిజమైన నివాళి. అమరజీవి, త్యాగమూర్తి పూజ్యశ్రీ మాతా జ్ఞానేశ్వరిదేవి ఆత్మ లోకంలో లేకపోయినా మాత వెలిగించిన జ్ఞాన దీపం మాత్రం శాశ్వతంగా ఈ లోకం జనుల్లో ఉంది. ఆ జనులు మాతా జ్ఞానేశ్వరిదేవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూన్నారు. లోక శాంతికి శాంతి ఆశ్రమం స్థాపించిన శాంతి, ధర్మం మార్గంలో పయనిండం, శాంతి ఆశ్రమ పరంపరను కొనసాగించడం, ఆస్తులను పరిరక్షించడమే ఓంకార స్వామీజీ, మాతా జ్ఞానేశ్వరి దేవిలకు ఈ లోకం ఇచ్చే నిజమైన ఘన నివాళి.

పాస్టర్ శ్యామ్ మందపల్లి ఆధ్వర్యంలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిధులుగా జనసేన నాయకులు



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్వమానవాళికి సత్యమును, ప్రేమ, దయ, కరుణలను చాటిచెప్పిన సర్వలోకరక్షకుడు ప్రభువైన ఏసుక్రీస్తు అని జనావాళి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు, సేవారత్న అవార్డు గ్రహీత డాక్టర్ మందపల్లి శ్యామ్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురు గ్రామంలో యేసు ప్రేమా మందిరం నందు జనావాళి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు, సేవారత్న అవార్డు గ్రహీత డాక్టర్ మందపల్లి శ్యామ్, ఏస్తేర్ రాణిల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి అందరికీ అందించారు. అదేవిధంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అందించిన క్రిస్మస్ కేక్ లను అందరికీ పంచిపెట్టారు. ఈ సంధర్భంగా డాక్టర్ మందపల్లి శ్యామ్ మాట్లాడుతూ సర్వమానవాళికి సత్యమును, ప్రేమ, దయ, కరుణలను చాటిచెప్పిన సర్వలోకరక్షకుడు ప్రభువైన ఏసుక్రీస్తు అని, ప్రజలను రక్షించుటకు ఆయన భూమిపైకి సాధారణ మానవునిగా వచ్చిన రోజును క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని అన్ని ప్రార్ధనా మందిరాలకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చిరు కానుకలు అందజేసి, దైవజనుల దీవెనలు నిండుగా మెండుగా కూటమి ప్రభుత్వంపై ఉండాలని, అదేవిధంగా రూరల్ శాసన సభ్యులు నానాజీ దేవుని కృపలో మరింత ఉన్నతమైన పదవిలో ఉండాలని పాస్టర్ శ్యామ్ ప్రార్ధించారు. ఈ కార్యక్రమం మెండు గోవిందు మాట్లాడుతు ఈ రూరల్ నియోజకవర్గంలో ఎంతోమంది ఎమ్మెల్యే వచ్చారు కానీ మా ఎమ్మెల్యే మాదిరిగా ఎవ్వరు కూడా నియోజకవర్గంలో వున్నా ప్రతీ చర్చ్ లకు వెళ్లి దైవజనుల దీవెనలు తీసుకున్న దాఖాలు లేవని తెలియజేసి, చర్చిలలో వున్నా ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకల్లో కరప మండల జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మెండు గోవిందు, పాస్టర్ కనికళ్ల చిన్న, జార్జ్ రాజు, వీర్రాజు, పెనుగుదురు సొసైటీ డైరెక్టర్ సింగంపల్లి నాగేశ్వరావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు బిరదా భాస్కర్ తమ్మయ్య, జనసేన పార్టీ మండల మహిళ నాయకురాలు ముమ్మిడి పుష్పలత, పంచాయితీ వార్డు మెంబెర్ గుల్లిపల్లి మాధవ్ శ్రీనివాస్, సత్య, పులిదిండి రాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వలోక రక్షణకు దేవుడే నరునిగా జన్మించిన క్రీస్తు

## కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** లోక రక్షకుడు ఏసు క్రీస్తని, సర్వ లోక రక్షణకు దేవుడే నరునిగా జన్మించాడనీ, అదే క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ అని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో కల్వరి టెంపుల్ చర్చ్ మినిస్ట్రీస్ లో క్రిస్మస్ వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి), జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొని కేకును కోసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. తొలుతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నేతలు ముగ్గురూ ప్రసంగించారు. క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతిని కోరతాయని, ఏసుక్రీస్తు జన్మించిన ఈ శుభ దినాన ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ఆకాంక్షించారు. ప్రపంచానికి ప్రేమ, సహనం, త్యాగం బోధించిన ఏసుక్రీస్తు బోధనలు శిరోధార్యమని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న దాదాపుగా 400 మందికి ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ తరఫున ఆడ వారికి చీరలు, మగవారికి బట్టలను శంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, నెల్లిపూడి జనసేన పార్టీ అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) సమకూర్చగా ముఖ్య అతిథి నేతలు ముగ్గురూ పంపిణీ చేశారు. బుజ్జి స్థానికంగా గ్రామ ప్రజలకు గత కొన్నేళ్లుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను నేతలు ప్రశంసించారు. సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల కష్ట, సుఖాల్లో పాలు పంచుకోవడం సంతోషకరమని బుజ్జిని అభినందించారు. అనంతరం పాస్టర్ స్టీఫెన్ ప్రార్థనలు చేశారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, తుమ్మల బాబు, మేడిశెట్టి సూర్యకిరణ్ లకు క్రిస్మస్ వేడుకలను నిర్వహించిన కల్వరి టెంపుల్ చర్చి మినిస్ట్రీస్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లిపూడి ఎంపీటీసీ సభ్యులు పిర్ల నాగేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు, తుని ఆత్మ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్, ఏలేశ్వరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పెంటకోట మోహన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సర్నం జయబాబు, కత్తిపూడి పిఎసిఎస్ డైరెక్టర్ సర్నం జయబాబు, శంఖవరం మండల నాయకులు కీర్తి కుమార్, పివి. బాబి, తేటకాయల మణికంఠ, దేవి సతీష్, ఖండిపల్లి ప్రవీణ్, గౌతు బుజ్జి, సర్నం సతీష్, నెల్లిపూడి జనసేన నాయకులు తలపంటి వీరబాబు, వీర మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రజా దర్బార్

## సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా కాకినాడ నగరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జగన్నాధపురం ఎన్టీఆర్ నగర్ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్స్ స్కూల్ ప్రాంగణంలో 19, 20, 21, 22 డివిజన్లకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి జగన్నాధపురం అన్నమాఘాటి బాల యోగి మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో 23, 24, 25, 26 డివిజన్లకు సంబంధించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. ఈ సందరంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ, "ప్రజల వద్దకే అధికారులతో వెళ్లి సమస్యలను విని, వాటిని పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రధాన ఉద్దేశ్యం" అని, గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించని అంశంపై అనేక అర్జీలు అందుతున్నాయని, ఈ విషయమై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి, పటవల వేమగిరి స్థలాలను సందర్శించి ఎంత మందికి పట్టాలు ఇచ్చారో ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందని,. అలాగే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి కుటుంబానికి న్యాయం చేయడం జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాకినాడ నగరాన్ని గంజాయి రహిత, రౌడీల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కొండబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, డీఈ ఆదినారాయణ, కనకారావు, ఏసీపీ శ్రీధర్, టిపిఆర్ఓ శైలజ, కార్పొరేషన్ సెక్రటరీ లక్ష్మి, స్థానిక నాయకులు గొరుసు వెంకట దుర్గారావు, గెడ్డం పూర్ణ చంద్రశేఖర రావు, చింతపల్లి తాతారావు, పాలిక నాని, పసగడుగుల శేషగిరిరావు, మేడిశెట్టి ఈశ్వరరావు, ఆకుల జాన్ వెస్లీ, సంఘాని నాగూర్, బూడి ప్రకాష్, పిర్ల లక్ష్మీ ప్రసన్న రాంబాబు, మండపాక దుర్గాప్రసాద్, ఎం.డి.అన్సర్, పెదపూడి కుమార్, గుత్తుల రమణ, చంద్రావు, మల్లిబాబు, కామాడి దశరథ, రామలింగేశ్వర రావు, తాడి శ్రీను, కోపనాతి నాగ కుమారి, పాలెపు రాజు, రాళ్లపూడి ప్రకాష్, సంఘాని గంగాధర్, పాలిక సూర్య, నురుకుర్తి సాయి, పాలుపు నాగేశ్వరరావు, కోపనాతి రవివర్మ, డబీరు జగదాంబ, కంది కృప, శ్రీనివాస్, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ గోల్డ్ వైద్య సేవలలో ఐఎంఏ సహకారం : డాక్టర్ ఆర్కే



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ నిర్వహించే వైద్య శిబిరాలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కాకినాడ చాప్టర్ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన పిడిజిఎస్‌విఎస్ రావు చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం కనుల పండుగ వైభవంగా జరిగింది .ఈ సందరరేగా డాక్టర్ ఆర్కే లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అనేక వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య పరిరక్షణ అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ ఉంటుందని అందులో వైద్యులుగా తమ సహకారం అందిస్తామని చెప్పారు. ఐఎంఏలో నిషా?తులైన వైద్యులు సభ్యులుగా ఉన్నారని వారి అందరి సేవలను రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ద్వారా సమాజానికి అందించేందుకు తప్పక కృషి చేస్తామన్నారు. ఆరోగ్యంతో పాటు సిపిఆర్ కార్యక్రమాల నిర్వహణలోనూ సహకరిస్తామన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ ద్వారా పాఠశాల స్థాయిలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని డాక్టర్ ఆర్కే అన్నారు కాకినాడతో పాటు పిఠాపురం పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు ప్రైవేటు పాఠశాలలో కూడా సిపిఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం తమను సంప్రదిస్తే తప్పక ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాన్ని మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని డాక్టర్ ఆర్కే ప్రకటించారు సేవా కార్యక్రమాల నిర్వహణకు రోటరీ చక్కని వేదిక అని తనను రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ లో డాక్టర్ ఎస్ వి ఎస్ రావు సారధ్యంలో సభ్యునిగా జాయిన్ అయ్యానని ఉత్తమ నాయకత్వ లక్షణాలు మరియు సమాజానికి సేవ చేసే విధానం ఈ క్లబ్ ద్వారానే నేర్చుకోవడం జరిగిందన్నారు ఈ అనుభవంతో ఐఎంఏ వంటి గొప్ప వైద్యుల సంఘానికి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడానికి అవకాశం వచ్చిందని డాక్టర్ ఆర్కే వినమ్రంగా ప్రకటించారు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలలో ఒక భాగస్వామ్యం ఉంటుందని ప్రకటించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ డాక్టర్ కాదా మరియు డాక్టర్ రామకృష్ణాలు తమ క్లబ్బుకు చెందిన సభ్యులని ఐఎంఏ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. వారిని క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించుకోవడం పండుగ వాతావరణంగా ఆయన ప్రస్తావించారు. త్వరలో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించదలిచామని అందులో ఐఎంఏ వైద్యుల సేవలను అందించాల్సిందిగా డాక్టర్ గోపీనాథ్ కోరారు ఇటీవల క్లబ్బు అధ్యక్ష నామినీగా ఎన్నికైన చందును కూడా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, పిడి జి.డాక్టర్ ఎస్‌విఎస్ రావు, జోగా చంద్రావు( చందు), చెలికాని సూర్యారావు, లంక సాయిబాబు మాజేటి పవన్, చిరంజీవి రెడ్డి, డాక్టర్ సతీష్ ఉదయభాను, డిఏఎన్ ప్రసాద్ వర్మ తాళ్లూరి శ్రీనివాసరాజు కంబాల శ్రీధర్ చార్మినార్ వర్మ ధన సాగర్ ప్రసాద్ సత్యమూర్తి పరశురాం తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆనందం

# భక్తిశ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ క్రిస్మస్

## ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



**ప్రత్తిపాడు, విశ్వం వాయస్ న్యూస్ :** యేసుక్రీస్తు బోధించిన బోధనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేశాయని అన్నారు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ. కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో హెూప్ చర్చిలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పొరుగువాని పట్ల కరుణ దయ ప్రేమ కలిగి ఉండాలని ఆయన బోధించడమే కాకుండా యేసుప్రభు వారు ఆచరించి చూపారని అన్నారు. ప్రపంచమంతా ఎంతో సంబరంగా ఘనంగా జరుపుకునే ఏకైక పెద్ద పండుగ క్రిస్మస్ అని అన్నారు ఆమె. ఇది ఏ ఒక్క మతము, వర్గము, జనానికో పరిమితం కాదన్నారు. హెూప్ చర్చ్ అధినేతలు. బిషప్ డాక్టర్.ఇమ్మానియేలు మాస. షారోన్ మాస. బిషప్. జాన్ మాస . ఎమ్మెల్యే సత్యప్రభ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే క్రిస్మస్ బహుమతులను సంఘస్తులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో. ఖాదీ బోర్డు పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్. కొమ్ముల కన్నబాబు. సీ.బీ.న్. కోఆర్డినేట్ యాళ్ళ జగదీశ్. మాజీ సర్పంచ్ లు. యాళ్ళ విశ్వేశ్వరరావు. మురా సత్యనారాయణ వరప్రసాద్ .ఎంపీటీసీ. శెట్టి బత్తుల వీరబాబు. కూటమి నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఈవీఎంలుకు భద్రతకు పటిష్ట చర్యలు : కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్వి అప్పారావు (బీఎస్పీ), పోలిశెట్టి శ్రీను(కాంగ్రెస్), కె కృష్ణమోహన్(ఆప్), ఆర్ వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్ రమేష్ బాబు(భాజపా), పలివెల వీరబాబు( సీపీఎం), ఎ సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెన్‌తో ప్లస్ డబ్బా మింగిన బాలుడు...

## సకాలంలో ప్రాణాలు కాపాడిన జిజిహెచ్ వైద్యులు



**కాకినాడసిటీ. విశ్వం వాయిస్ న్యూస్ :** ఆడుకుంటూ మెన్థో ప్లస్ తలనొప్పి బామ్ డబ్బా మింగిన చిన్నారిని జిజిహెచ్ వైద్యులు సకాలంలో స్పందించి కాపాడారు. పండా విజయదుర్గ / పండా దొరబాబు మూడు రోజులు క్రితం న్యూరోమెడిసిన్ డిపార్టమెంట్ నందు ఫిట్స్ కొరకు వైద్యం తీసుకోవడానికి హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు - వారికి 8 నెలలు బాబు ఉన్నాడు.శుక్రవారం బాబు ఆడుకుంటూ మెంటోప్లస్ డబ్బా పొరపాటున మింగేయడం జరిగింది. వెంటనే ప్రక్కన పేషంట్స్ యెక్క అటెండర్ స్పందించి బాబును అత్యవసర విభాగానికి తీసుకుని వచ్చాడు. అత్యవసర విభాగానికి వచ్చినప్పుడు బాబు నోటి నుండి రక్తం కారుతు అపస్మారక స్థితిలో ఉన్నాడు. అత్యవసర విభాగంలో డ్యూటీలో ఉన్న సీఎంవో డా.సుష్మ తక్షణమే స్పందించి డా. సత్యవాణి, డా. మాణిక్యం,డా.కాంతిమా సహాయంతో గొంతులో అడ్డుకున్న మెంతోప్లస్ బామ్ డబ్బాను చాకచక్యంగా తీసివేయడం వలన బాబును ప్రాణపాయ స్థితి నుండి కాపాడటం జరిగింది.

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

శనివారం, 27 డిసెంబర్ 2025
www.viswamvoice.com





# వైవిధ్యమైన డిగ్రీలు సాధించడం డాక్టర్ రామారెడ్డి ప్రత్యేకత

## 'విద్యాభూషణ బిరుదు'తో సత్కారోత్సవంలో మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైవిధ్యమైన డిగ్రీలు సాధించడం డాక్టర్ రామారెడ్డి ప్రత్యేకత అని, నిజమైన బహుముఖ ప్రజ్ఞాశాలి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, డాక్టర్ బిసి రాయ్ అవార్డు గ్రహీత డా కర్రి రామారెడ్డి 73ఏళ్ల వయస్సులో 73డిగ్రీలు సాధించి, శత మానానికి చేరువవుతున్న శుభతరుణంలో స్థానిక ప్రకాశం నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో సుహృన్మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విద్యాభూషణ బిరుదుతో సత్కారోత్సవ సభ నిర్వహించారు. మంత్రి దుర్గేష్‌తో పాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు, పురప్రముఖులుదాట్ల బుచ్చి వెంకటపతి రాజు, జిఎస్ఎల్ సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తెలుగు వెలుగు డా అరిపిరాల నారాయణరావు స్వాగతం పలికారు. మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అధ్యక్షత వహిస్తూ, అసమాన ప్రజ్ఞాశాలి, నిత్యవిద్యార్థి, సరస్వతీ పుత్రుడు, డా రామారెడ్డిని నగర ప్రముఖుల సమక్షంలో అభినందించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివరించారు. ధర్మ జాగరణ అఖిల భారత సహప్రముఖ్ ఆలే శ్యాం, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టికె విశ్వేశ్వర రెడ్డి, పెరుమాళ్ళ రఘునాథ్, పిపి శ్రీనివాస్, ఎర్రాప్రగడ రామకృష్ణ, ఎం.జితేంద్ర, మేడిశెట్టి తిరుమల కుమార్, గంటి లలిత, తదితరులు మాట్లాడుతూ డాక్టర్ రామారెడ్డి వృత్తిలో బిజీగా ఉంటూ ఇన్ని డిగ్రీలు సాధించి కూడా ఎలాంటి భేషజం లేకుండా ఉన్నారనిఅన్నారు. ఇలాంటి వ్యక్తి రాజమండ్రికి గర్వకారణమని పేర్కొంటూ, నూరు డిగ్రీలు సాధించి నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని వారు ఆకాక్షించారు. ఈసందర్భంగా డాక్టర్ రామారెడ్డిని విద్యాభూషణ బిరుదు ప్రదానంతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ రామారెడ్డికి క్షేత్రపాలక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు శేష వస్త్రం ప్రసాదం అందజేశారు. పలువురు అభినందనలతో ముంచెత్తారు. తనకు జరిగిన సన్మానానికి డాక్టర్ రామారెడ్డి కృతజ్ఞతలు తెల్పుతూ విద్యా వ్యాసంగాన్ని ఒక వ్యాపకంగా మలచుకున్నానని అన్నారు. మంతెన కేశవరాజు, గోరంట్ల రవిరామ్ కిరణ్, ఓలేటి సత్యనారాయణ, అల్లు బాబీ, పివిఎస్ కృష్ణారావు, మాస్టారు రాజు, క్రొవ్విడి సుబ్రహ్మణ్యం, కవితా ప్రసాద్, జివి రమణ, సూరపురెడ్డి తాతారావు, ఆర్ సుబ్బారావు,ప్రయాగ సుబ్రహ్మణ్యం, గుబ్బల రాంబాబు, కరుటూరి శ్రీనివాసరావు, ప్రసాదరెడ్డి, నూజిళ్ల రామ సుబ్రహ్మణ్యం, పరస జగన్నాధరావు, నూజిళ్ల శ్రీనివాస్, విఎస్ఎస్. కృష్ణకుమార్, నల్లగొండ రవిప్రకాష్, సత్యవరపు గోకుల మురళి, దేశిరెడ్డి బలరామ నాయుడు, నున్న సీతారామయ్య, పిల్లి నిర్మల, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల మీద ఉద్యమాలు చేసిన కరుణాకర్

## కామ్రేడ్ గెల్లా కరుణాకర్ ఇకలేరు



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కామ్రేడ్ గెల్లా కరుణాకర్ అనారోగ్యారిచ్చా 26 శుక్రవారం ఉదయం తెల్లవారుజామున రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. ఈ వార్త తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబీకులు చాలా దుఃఖసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్దేవదేహానికి పలువురు ప్రముఖులు నేతలు సంతాపం తెలిపి అశ్రు నివాళులు అర్పించి వీడ్కోలు పలికారు. బిజెపి నాయకులు గెల్లా కేశవ గ్రామ పెద్దలు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీతో జీవితాన్ని ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఊపిరి పోసారు. ఆయన విప్లవకారుడుగా సమస్యల మీద పోరాటం చేస్తూ ఎంతటి వారినైనా ఎదుర్కొని సమస్యల మీద ఉద్యమాలు చేసేవారని తెలిపారు. ప్రజా ఉపకారిగా, దైవ సేవకులుగా ఆయనకున్న అపారమైన అనుభవన్ని పత్రికల ద్వారా ప్రజలకి తెలియపరిచేవారు. ఈ కార్యక్రమంలో కృపా, పాస్టర్స్ జాన్ ఇజ్రాయిల్, గెల్లా రాజేష్ బాబు,బి. ఫిలిప్ కుమార్, జేసుదాసు, పాస్టర్ శామ్యూల్ అయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీచైతన్య కళాశాలలో వీర బాల దివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కినాగేంద్ర ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్లో ఉన్న శ్రీచైతన్య కాలేజ్ నందు వీర బాలదివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పీక్కి నాగేంద్ర మాట్లాడుతూ ధైర్య సాహశాలతో దేశం కోసం, దర్మం కోసం జీవించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ మద్దిపాటి రజిని, కో-కన్వీనర్ చీరల సీతారాముడు అధికారుల లక్ష్మి, వెంకట్, సుబ్బలక్ష్మి, మీనాక్షి, ఉమాదేవి విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర ఉచిత అన్నదాన సేవలు కొనసాగిస్తాం..

### నిర్వాహకులు రాంబాబు - రిటైర్డ్ ఎలక్ట్రికల్ సూపర్డెంట్ ఇంజనీర్ కొల్లూరు గోపాలకృష్ణ

### 1900వ రోజుకు స్వర్ణాంధ్ర ఉచిత మొబైల్ అన్నదాన సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సేవా సంస్థ గత ఆరేళ్లుగా ఉచిత అన్నదాన సేవలు పుష్కర్ ఘాట్, గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద అందిస్తూ అవసరార్థుల ఆకలి తీరుస్తుందని ఏపీ ఈపీడీసీఎల్ విశ్రాంత సూపరింటెంట్ ఇంజనీర్ కొల్లూరు గోపాలకృష్ణ ప్రశంసించారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత మొబైల్ అన్నదాన సేవలు 1900 రోజుకు చేరిన సందరాన్నీ పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆకలి లేని నగరంగా రాజమండ్రిని నిలపాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర రాంబాబు చేస్తున్న ఉచిత మొబైల్ అన్నదాన సేవలకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందరరేగా అవసరార్థుల కోసం ప్రత్యేక భోజనాన్ని గోపాలకృష్ణ రాంబాబుతో కలిసి వడ్డించారు. ఈ సందర్భంగా పుష్కర్ ఘాట్ వద్ద 250 మందికి, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 250 మందికి అన్నదానం 1900 రోజులుగా నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నామని రాంబాబు తెలిపారు. ఎండైనా వానైనా ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా నిత్య అన్నదానాన్ని కొనసాగించేందుకు సహకరిస్తున్న సిబ్బందిని రాంబాబు ఈ సందరరేగా అభినందించారు. స్వర్ణాంధ్ర ఉచిత అన్నదాన సేవలకు సహకరిస్తున్న దాతలకు నగర ప్రముఖులకు స్వర్ణాంధ్ర సభ్యులకు రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివిధ ఆరోగ్య సమస్యల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు వారి బంధువులకు ఈ అన్నదానం ఎంతగానో ఉపయోగపడుతుందని రాంబాబు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పుష్కర్ ఘాటు వద్ద సాధువులు, నిరాశ్రయులు, నగరానికి వివిధ పనుల కోసం వచ్చే రోజు కూలీలకి ఎంతగానో ఉపయోగపడుతుందని తాము చేస్తున్న ఈ నిత్య అన్నదానానికి సహకరిస్తున్న అందరికీ ఈ పుణ్యం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ, మీరా కుమారి, సింధు, దివ్య, గణేష్, స్వామి, సూర్య, తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రజాభిమానంతో ఎదిగిన నాయకుడు రంగ

### రంగా లేని రాజకీయ చరిత్ర ఉండబోదు - వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సభలో ఉండవల్లి నివాళి







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తనదైన ప్రవర్తనతో ప్రజాభిమానం పొందుతూ దశలవారీగా ఎదిగిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ప్రజా నాయకుడు వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాధా రంగా మిత్రమండలి రాజమండ్రి శాఖ అధ్యక్షులు వడ్డి మురళి ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సభలో ఉండవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రంగా లేని రాజకీయ చరిత్ర ఉండబోదని ఆయన అభిప్రాయపడ్డారు. మంచి ప్రవర్తనతోనే రంగా నాయకుడిగా ఎదిగారని, యాదృచ్ఛికంగా ఏదీ రాదని పోలిక చెప్పారు. ఈ సందరరేగా వంగవీటి మోహన రంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల వీర్రాజు, నందెపు శ్రీనివాస్, జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,ఎర్రా వేణు గోపాలరాయుడు, ఎనుముల రంగబాబు, అడబాల రామకృష్ణ, దేశి రెడ్డి బలరామ నాయుడు, మానే సూర్యచంద్రరావు, అనుశ్రీ సత్యనారాయణ,వడ్డి మల్లికార్జున ప్రసాద్,అడపా అనిల్, కె.ఎల్.ఎన్ రెడ్డి, వై.కె.ఎల్, వక్కపాటి మురళి, వడ్డి మల్లికార్జున ప్రసాద్, వంటెద్దు సూరి బాబు, మద్దాల అను, తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివరావుకి శ్రద్ధాంజలి









**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ రజనీకాంత్ తండ్రి సాంబశివరావు దశదినకర్మకు తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి,ప్రత్తిపాటి పుల్లారావు, ఇతర నాయకులు హాజరయ్యారు.ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

# రాజకీయాల్లోనే ఉన్నా రాజకీయంగానే ఎదుర్కోవాలి

### - వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దిగజారుడు రాజకీయం కాదు - ఇబ్బందులకు గురిచేసిన పోలీసులు...
### - వైసిపి మహిళా నాయకురాలు కొర్నాని అనుయాదవ్ సవాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి హయం నుంచి కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో 1997 నుంచి ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ నేటికీ రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు. ఆనాటి కాంగ్రెస్ పార్టీలో నగర ఎమ్మెల్యేగా రౌతు సూర్యప్రకాశరావు ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనే వారమన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైయస్సార్ అనంతరం జగన్ వీరాభిమానిగా తాను జగన్ పాదయాత్రలో భాగంగా రాజమండ్రి వచ్చినప్పుడు ఆ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో 2009లో పార్టీ ఎమ్మెల్సీగా ఆదిరెడ్డి అప్పారావు కుట్ర రాజకీయాల వల్ల కొన్ని విషయాల్లో బలి పశువు అయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ గురువుగా కడియాల రాజశేఖర్, రాఘవ బాబు అన్నారు. ఆదిరెడ్డి కుటుంబం తనని రాజకీయంగా ఎదుర్కోవాలన్నారు. వైసీపీలో ఉండగా రాజమండ్రి నుంచి లోటస్పాండ్ వరకు వైసిపి పార్టీ చేసిన ఎన్నో ధర్నాలు ప్రజా ఉద్యమాల్లో పాలుపంచుకున్నట్లు అని తెలిపారు. నది కాలుష్యంపై పోరాడుతున్న ఆప్పటి వైసిపి నాయకుడు , గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షులు టి.కే విశ్వేశ్వర రెడ్డి ఉద్యమానికి తాను మద్దతు ఇచ్చానని తెలిపారు. తానేమి వ్యక్తిత్వం లేని, మంచి, చెడు తెలియని దానిని కాదని, ప్రజాస్వామ్య సమాజంలో స్త్రీ స్వేఛకున్న హక్కు ను వినియోగిం చుకుంటునన్నారు.

**ఆ తెలుగు మహిళా మణి పై కోర్టులో కేసు...**

తన స్వేచ్ఛ కొంతమంది మహిళలకు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మహిళమణులు తన వ్యక్తిగత జీవితాన్ని రాజకీయ జీవితానికి ముడి పెట్టి అసత్య ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వ హననానికి ఒడిగట్టడం తగదన్నారు. తనను విమర్శించే స్థానిక తొమ్మిదవ వార్డుకు చెందిన తెలుగు మహిళా మణి కోసూరి చండీప్రియ తనని విమర్శించడం గురువింద సామెతను గుర్తు చేస్తుందనని ఎద్దేవా చేసారు. ఆ తెలుగు మహిళా మణి తనపై చేసిన నిరాదార ఆరోపణలకు, వ్యక్తిత్వ హననానికి తాను హైకోర్టులో పరువు నష్టం కేసు వేస్తానని స్పష్టం చేశారు. చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకుంటాన ని తెలిపారు.

**బీసీ మహిళపై బీసీ ఎమ్మెల్యేకు...**

తనకు సంబంధం లేని అత్యాచార సంఘటనలో తన పాత్ర ఉందని పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసులో ఇరికించాలని యత్నించడం దారుణమన్నారు. బిసి ప్రజల (యాదవులు) ఓట్లతో నెగ్గిన బీసీ ఎమ్మెల్యే అయి ఉండి బీసీ మహిళ అయిన తనపై దారుణమైన కుట్రలతో అక్రమ కేసులు పెట్టించడం సరికాదని వాపోయారు. స్థానిక 45వ వార్డు మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ మేనల్లుడు తనను ఇల్లు అద్దెకు అడిగాడని ఇచ్చానన్నారు. అయితే ఇదంతా ముందస్తు కుట్ర పూర్వకంగానే జరిగిందనే అనుమానం కలుగుతుందన్నారు. అందులో భాగంగానే నగర ఎమ్మెల్యే తనపై అక్రమ పోలీస్ కేసులో ఇరికించారని తెలిపారు. రమణ మేనల్లుడు తనపై కర్రలతో భయభ్రాంతులకు గురిచేసి హత్యాయ త్నానికి యత్నించాడని ఆమె ఆరోపించారు.

**ఇబ్బందులకు గురిచేసిన పోలీసులు...**

ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గా బాధిత మహిళలకు సహాయ పడుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో నిందితులకు, తనకు ఎలాంటి సంబంధం లేదని నిందితుల బంధువులు ఇంటిని అద్దెకు తీసుకున్నార న్నారు. వారి ప్రవర్తన బాగోలేదనే కారణంతో ఇల్లు ఖాళీ చేయించినట్లు తెలిపారు. తన ప్రమేయం లేకుండా జరిగిన నేరంలో తనను వన్ టౌన్ పోలీసులు ఇబ్బందులు కలిగించారని, మహిళా అని చూడకుండా హేళన గా మాట్లాడారని. ఆవేదన వ్యక్తం చేశారు.

**మాజీ ఎంపీ భరత్ వదిలేయడంపై ఆవేదన...**

నగర ప్రజా ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ నాయకురాళ్ళు చేస్తున్న విమర్శలకు, ఆరోపణలకు బెదిరిపోవడం లేదన్నారు. అయితే వైసిపి పార్టీకి ఎంతో చేశానని, మాజీ ఎంపీ భరత్ నుంచి మద్దతు లేకపోవడం ఆవేదన కలిగించిందన్నారు. ఏది ఏమైనా జగన్ వీరాభిమానిగా తాను పార్టీలోనే కార్యకర్తగా కొనసాగుతానని స్పష్టం చేశారు.

# రంగా ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### ఏడిదలో వంగవీటి వర్ధంతి



**ఏడిద, విశ్వంవాయిస్ న్యూస్ :** దివంగత నేత వంగవీటి రంగా ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఏడిద పంచాయతీ వార్డు మెంబర్ వాసిరెడ్డి అర్జున్ పేర్కొన్నారు.వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి కార్యక్రమం ఏడిద వంగవీటి మోహన్ రంగా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏడిద పంచాయతీ వార్డు మెంబర్ వాసిరెడ్డి అర్జున్ మాట్లాడుతూ రంగా ను భౌతికంగా దూరం చేసినప్పటికీ మానవ మనుగడ ఉన్నంతకాలం రంగ ఆశయాలు సజీవంగానే ఉంటాయన్నారు. రంగ యావత్ తన రాజకీయ జీవితం కులాధిపత్యం రాజకీయాలకు బడుగు బలహీన వర్గాల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఇది కంటికింపుగా అనిపించడంతో అప్పటి ప్రభుత్వం అత్యంత పాసవికంగా హత్య చేయడం జరిగిందన్నారు. దానికి అప్పటి ప్రభుత్వం తర్వాత జరిగిన ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించిందనీ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రామిశెట్టి శ్రీహరి, గంధం దేవి వరప్రసాద్, మెండుకుదురు సురేష్ రామిశెట్టి చిన్న, గొలుగూరి రమేష్, కోనా ప్రసాద్, బలిపాటి దుర్గాప్రసాద్, రామిశెట్టి అశోక్, రాగల రాజేష్, సరికొప్పుల వినయ్, చావటపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సిపూడి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యాస్ పి రాహుల్ మీనా ఉత్తర్వులు మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మొరలి మోహన్ ఆదేశాలు మేరకు, రావులపాలెం రూరల్ సీఐతో కలిసి, ఆలమూరు ఎస్సై, మా సిబ్బంది సహాయంతో నర్సిపూడి గ్రామంలో సైబర్ నేరాలు గురించి, గంజాయి నేరాలు గురించి, గ్రామంలో ఉండే లైవ్ ఇష్యూస్ గురించి, రోడ్డు యాక్సిడెంట్ గురించి మీటింగ్ పెట్టి అందరికీ వివరంగా చెప్పటం జరిగిందని ఆలమూరు ఎస్సై తెలియజేశారు.



మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# రామ్ చరణ్ జోడిగా కన్నడ బ్యూటీ..

## సుకుమార్ ప్లానింగ్ మాములుగా లేదుగా..



ప్రస్తుతం రామ్ చరణ్ చేతి నిండా ప్రాజెక్టు లతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. గేమ్ ఛేంజర్ తర్వాత చరణ్ నటిస్తున్న లేటేస్ట్ మూవీ పెద్ది. కొన్ని నెలులుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. మరోవైపు డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో చరణ్ ఓ ప్రాజెక్ట్ చేయనున్నారు. రంగస్థలం తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న మరో సినిమా ఇది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది చిత్రంతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 2026లో విడుదల చేయనున్నారు. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీ జాన్వీ కపూర్ నటిస్తుండగా.. కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా కాకుండా చరణ్.. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం మరో ప్రాజెక్ట్ చేయనున్నారు. రంగస్థలం వంటి సూపర్ హిట్ తర్వాత చరణ్ నటిస్తున్న మరో ప్రాజెక్ట్ కావడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ మూవీ గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతుంది.

ప్రస్తుతం రామ్ చరణ్ సినిమా కోసం డైరెక్టర్ స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేశారని.. ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని సమాచారం. అయితే ఈ మూవీలో చరణ్ సరసన కన్నడ భామ రుక్మిణి వసంత్ ను ఎంపిక చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ భామ టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. సప్త సాగరాలు దాటి సినిమాతో ఒక్కసారిగా ఫేమ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత కాంతార మూవీతో పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీకి తెలుగులో వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో రాబోతున్న సినిమాలో రుక్మిణి నటిస్తుంది. ఈ ప్రాజెక్ట్ తోపాటు ఇప్పుడు రామ్ చరణ్ సరసన కూడా ఈ ముద్దుగుమ్మ కనిపించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఈ మూవీ రెగ్యూలర్ షూటింగ్ స్టార్ట్ కానుంది.

# మీకు కొంచెం కూడా కోపం రావడం లేదా?

## జాన్వీ కపూర్ ఎమోషనల్ పోస్ట్.. ఏం జరిగిందంటే..?



ఎన్టీఆర్ దేవర సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించిన శ్రీదేవి తనయ జాన్వీ కపూర్. ఇప్పుడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి పెద్ది సినిమాలో ఆడిపాడుతోందీ అందాల తార. బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ మెగా మూవీలో జాన్వీ ఓ డిఫరెంట్ రోల్‌లో కనిపించనుంది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడి హిందువులపై ఆకృత్యాలు జరుగుతున్నాయి. ఇటీవల 27 ఏళ్ల దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని కొందరు దారుణంగా హత్య చేశారు. అంతేకాదు బంగ్లాదేశ్‌లోని భారత రాయబార కార్యాలయంపై కూడా రాళ్లు రువ్వుతున్నారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతోన్న దారుణాలపై భారతదేశంలో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. చాలా చోట్ల వీహెచ్ పీ నాయకులు, హిందూ సోదరులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. బంగ్లాదేశ్ లో ఉన్న హిందువులను కాపాడాలని కోరుతున్నారు . ఈక్రమంలో సినీ ప్రముఖులు కూడా బంగ్లాదేశ్ ఉదంతంపై స్పందిస్తున్నారు. ఇప్పటికే కాజల్ అగర్వాల్ దీనిపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగా, తాజాగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ ఈ విషయంపై స్పందించింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో 'దీపు చంద్ర దాస్' అనే టైటిల్‌తో ఒక నోట్ రాసుకొచ్చింది జాన్వీ, 'బంగ్లాదేశ్‌లో జరుగుతున్నది అనాగరికం. ఇది కేవలం ఒక సంఘటన కాదు.. ఇదొక మారణకాండ. ఒక హిందువును నడిరోడ్డుపై అత్యంత దారుణంగా చంపి తగలబెట్టారు. ఆ వీడియోలు చూసి, ఆ వార్తలు చదివి, ప్రశ్నలు అడిగాక కూడా.. మీకు ఆవేశం రాకపోతే.. మనలోని ఆ ద్వంద్వ వైఖరే మనకు తెలియకుండానే మనల్ని సర్వ నాశనం చేస్తుంది. ప్రపంచంలో ఎక్కడో జరిగే విషయాల పట్ల మనం స్పందిస్తాం.. బాధపడతాం.. ఏడుస్తాం. కానీ మన పక్కనే మన సోదరసోదరీమణులను సజీవ దహనం చేస్తుంటే పట్టించుకోమా? మనం మన మానవత్వాన్ని మర్చిపోకముందే.. ఏ రూపంలో ఉన్నా సరే అతివాదాన్ని గట్టిగా ఖండించాల్సిందే' అని తన ఆవేదనకు అక్షర రూపమిచ్చింది జాన్వీ ప్రస్తుతం జాన్వీ కపూర్ షేర్ చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. పలువురు నెటిజన్లు ఆమెకు సపోర్టుగా కామెంట్స్ పెడుతున్నారు. బంగ్లాదేశ్ లో జరుగుతోన్న ఆకృత్యాలకు అడ్డు కట్ట పడేలా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. savebangladeshihindus హ్యాష్ ట్యాగ్ పేరుతో పోస్టులు పెడుతున్నారు.

క్రీడా వాయిస్

# 14 ఏళ్లకే పద్మవ్యూహాన్ని ఛేదించిన అభిమన్యుడు..

## రాష్ట్రపతి చేతుల మీదుగా వైభవ్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

బీహార్‌కు చెందిన 14 ఏళ్ల క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ కెరీర్‌లో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. క్రికెట్ మైదానంలో పరుగుల వరద పారిస్తున్న ఈ చిచ్చరపిడుగును భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌తో గౌరవించింది. బీహార్‌కు చెందిన 14 ఏళ్ల క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ కెరీర్‌లో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. క్రికెట్ మైదానంలో పరుగుల వరద పారిస్తున్న ఈ చిచ్చరపిడుగును భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌తో గౌరవించింది. ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వైభవ్ ఈ అవార్డును అందుకున్నారు. అతి చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో రికార్డులు సృష్టిస్తూ, దేశం గర్వించేలా చేసినందుకు గాను రాష్ట్రపతి వైభవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డు ప్రదానోత్సవం కోసం వైభవ్ బుధవారమే ఢిల్లీ చేరుకున్నారు. ఈ కారణంగానే ఆయన విజయ్ హజారే ట్రోఫీలో మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరమవ్వాల్సి వచ్చింది. అవార్డు అందుకున్న తర్వాత వైభవ్ త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలవనున్నారు. కేవలం 14 ఏళ్లకే అండర్-19 వరల్డ్ కప్, ఐపీఎల్, విజయ్ హజారే



ట్రోఫీ ఇలా ప్రతి చోటా తనదైన ముద్ర వేసిన వైభవ్, ఇప్పుడు దేశ అత్యున్నత బాల పురస్కారం అందుకోవడం బీహార్ క్రీడాకారులకే కాకుండా యావత్ భారత యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. రెండు రోజుల క్రితమే వైభవ్ సూర్యవంశీ విజయ్ హజారే ట్రోఫీలో సరికొత్త చరిత్ర సృష్టించారు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాది, లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలో అతి చిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పారు. తద్వారా 1986లో పాకిస్థాన్ ఆటగాడు జహూర్ ఇలాహీ పేరిట ఉన్న 39 ఏళ్ల రికార్డును వైభవ్ తుడిచిపెట్టేశారు. ఆ మ్యాచ్‌లో 84 బంతుల్లో 16 ఫోర్లు, 15 సిక్సర్లతో ఏకంగా 190 పరుగులు చేసి ఏబీ డివిలియర్స్, జోస్ బట్లర్ వంటి దిగ్గజాల రికార్డులను కూడా వెనక్కి నెట్టారు. వైభవ్ సాధించిన రికార్డులు ఇక్కడితో ఆగిపోలేదు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో మహారాష్ట్రపై అజేయమైన సెంచరీ (108బి) బాది, ఆ టోర్నీలో సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచారు. అలాగే ఐపీఎల్ చరిత్రలో కేవలం 14 ఏళ్ల 32 రోజుల వయసులోనే హాఫ్ సెంచరీ బాది రియాన్ పరాగ్ రికార్డును చెరిపివేశారు. అండర్-19 ఆసియా కప్‌లో యూఏఈపై 14 సిక్సర్లతో 171 పరుగులు చేసి, యూత్ వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా ఆస్ట్రేలియా ప్లేయర్ మైఖేల్ హిల్ రికార్డును బద్దలు కొట్టారు. వైభవ్ ధాటికి భారత అండర్-19 జట్టు 433 పరుగుల భారీ స్కోరును సాధించి చరిత్ర సృష్టించింది. బీహార్ వంటి రాష్ట్రం నుంచి వచ్చి, సరైన వసతులు లేకపోయినా తన పట్టుదలతో ఈ స్థాయికి చేరడం నిజంగా అద్భుతం. వైభవ్ సూర్యవంశీ కేవలం ఒక క్రికెటర్ మాత్రమే కాదు, లక్షలాది మంది యువతకు ఒక ఆశ కిరణం. కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ వయసులోనైనా అసాధ్యాలను సుసాధ్యం చేయొచ్చని ఆయన నిరూపిస్తున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆయన కెరీర్‌లో ఒక మైలురాయి మాత్రమే. భవిష్యత్తులో టీమిండియా తరపున వైభవ్ మరిన్ని చారిత్రాత్మక విజయాలు సాధిస్తారని క్రికెట్ విశ్లేషకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ఈ ఏడాదిలో సిక్సర్ల వర్షం కురిపించిన తోపులు..

## టాప్‌లో మనోళ్లే భయ్యో.. లిస్ట్ చూస్తే షాకే..?

ఈ ఏడాది ఏ ఆటగాళ్ళు తమ బ్యాటింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించారు, ఎవరు ఎక్కువ సిక్సర్లు బాదారో ఇప్పుడు తెలుసుకుందాం. అయితే, సిక్సర్ల విషయానికి వస్తే ఆసక్తికరంగా, మూడు ఫార్మాట్లలోనూ టీమిండియా ప్లేయర్లు నంబర్ 1 స్థానంలో ఉన్నారు. 2025 సంవత్సరంలో కొన్ని అద్భుతమైన మ్యాచ్‌లు జరిగాయి. అది టెస్టులు అయినా, వన్డేలు అయినా, టీ20లు అయినా, ఏడాది పొడవునా తుఫాన్ బ్యాటింగ్‌తో బ్యాటర్లు చెలరేగిపోయారు. అసలు 2025లో ఏ ఆటగాళ్ళు అత్యధిక సిక్సర్లు బాదారు, ఏ భారతీయుడు మొదటి స్థానంలో నిలిచాడో తెలుసుకుందాం. T20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో, ఆస్ట్రియాకు చెందిన కరణ్‌బీర్ సింగ్ అత్యధిక సిక్సర్లు, 122 బాదాడు. అయితే, పూర్తి సభ్యుల జట్ల జాబితాలో అభిషేక్ శర్మ 54 సిక్సర్లు బాది, అగ్రస్థానంలో నిలిచాడు. పాకిస్తాన్‌కు చెందిన సాహిబ్‌జాదా ఫర్హాన్ 45 సిక్సర్లతో రెండవ స్థానంలో నిలిచాడు. వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు. మొత్తం 24. పూర్తి జాతీయ జట్ల వెలుపల, స్కాట్లాండ్‌కు చెందిన జార్జ్ మున్సే 34 వన్డే సిక్సర్లు కొట్టాడు. టెస్ట్ క్రికెట్‌లో కూడా అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడు భారతీయుడే. రిషబ్ పంత్ ఏడు టెస్ట్ మ్యాచ్‌ల్లో 26 సిక్సర్లు బాదాడు. శుభ్‌మాన్ గిల్ 15 సిక్సర్లు బాదాడు. వన్డేలు, టీ20లు, టెస్ట్ క్రికెట్‌లో సిక్సర్లు కొట్టడంలో భారత బ్యాట్స్‌మెన్ అగ్రస్థానంలో ఉన్నారని స్పష్టంగా తెలుస్తుంది. 2026 లో కూడా ఇలాంటిదే కనిపిస్తుందని అంతా ఆశిస్తున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com